JEE ADV. 2023
3907
పైగా ఐఐటి సీట్లు
నారాయణ విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

JEE ADV. 2023
అత్యధిక సంఖ్యలో ఐఐటి ఫస్ట్ ర్యాంకులను సాధింపజేసిన ఘన చరిత్ర
ఒక్క నారాయణదే

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 10+4 వెల : 6.50



SRAMAYEVA JAYATHE

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## JEE ADV. 2023 ఆల్ కేటగిరీ 200లోపు ర్యాంకులు

51 54 55 56 58 58 61 61 63 67 68

69 69 70 71 72 75 78 78 79 80 82

84 87 90 92 93 93 93 94 98 98 99

99 101 102 102 103 105 108 108 109 111 112

113 117 118 119 120 124 124 126 128 130 130

131 132 132 133 135 136 137 137 137 137 138

141 143 145 145 147 149 152 152 153 154 155


156 157 164 165 166 167 167 170 174 175 176

177 181 183 185 188 191 193

and many more...

TOTAL SELECTIONS
3907






వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 10 లోపు **20**

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 100 లోపు **108**

వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా టాప్ 1000 లోపు **721**

JEE-MAIN / ADV.
LONG TERM NEW BATCH
COMMENCES ON
29-06-2023

SRAMAYEVA JAYATHE
NARAYANA
EDUCATIONAL INSTITUTIONS

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Scan above to find your nearest branch

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 10+4 వెల : 6.50



వార్త

రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, పాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.

-క్రిస్టబెల్ సాంక్రుస్ట్

# ఆధిపత్యం కోసమే అంతర్యుద్ధం

ఆధిపత్య పోరులో కొన్ని దేశాలు నలిగిపోతుంటే మరికొన్ని దేశాలు అగ్రరాజ్యాల విస్తరణకాంక్షకు తల్లడిల్లిపోతున్నాయి. సరిహద్దులను ఆక్రమించుకోవడం, అవసరమైతే ఏకంగా సరిహద్దులనే చెరిపేసి అక్కడ గ్రామాలు నిర్మించి మౌలికవసతులు ఏర్పాటుచేసుకోవడం వంటివి కొన్ని దేశాల నియంత పోకడలకు నిదర్శనంగా కనిపిస్తాయి. ఇపుడు ఈ విస్తరణ కాంక్షకుబలవుతున్న దేశాల్లో స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోతున్న ప్రాంతాలు కూడా చేరడం గమనార్హం. ప్రత్యేకించి చైనా సరిహద్దుల చొరబాటువల్ల ఇపుడు ప్రత్యేకించి భారత్, టిబెట్, నేపాల్, తైవాన్ దేశాలకు ఎంతో ముప్పుగా పరిణమిస్తోంది. తైవాన్ ఎప్పటికీ మాభూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమపరం చేసుకుంటామని చైనా హెచ్చరికలు చేస్తూ డజన్లకొద్దీ యుద్ధవిమానాల విన్యాసాలు నిర్వహిస్తూ ఆదేశాన్ని భయపెడుతోంది. తైవాన్ ఆక్రమణ చర్యలకు దిగితే చైనాను ఏస్థాయికైనా ప్రతిఘటిస్తామని ఇప్పటికే ప్రపంచంలోని అగ్రరాజ్యాలు హెచ్చరించాయి. అయినా కూడా చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షను కొనసాగిస్తూనే ఉంటుంది. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ నుంచి మొదలై తనకు సరిహద్దులుగా ఉన్న అన్ని దేశాలను ఆక్రమించుకునే దుశ్చర్యలకు ఒడిగడుతున్న చైనాపై ఇప్పటికీ ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఒక ముప్పుగానే పరిగణిస్తాయి. అయితే తమదేశంలో అంతర్భాగంగా ఉన్న ప్రాంతాలను ఎప్పటికీ వదులుకోబోమని, తమ ప్రాదేశిక ప్రాంతంపై తమకు హక్కులుంటాయని చైనా తన వాదనలు వినిపిస్తూ వస్తోంది. ఇలాంటి చర్యలు కొన్ని దేశాలకు సమస్యాత్మకంగా పరిగణమిస్తుంటే సూడాన్ వంటి దేశాలకు ఇపుడు దేశంలోనే రెండు వర్గాలపోరు తమకు జీవన్మరణ సమస్యగా మారిందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. దేశ మిలిటరీకి, ర్యాపిడ్ సపోర్టు ఫోర్సెస్ పేరుతోచేస్తున్న తిరుగుబాటుదారుల ముఠాలకు మధ్య జరుగుతున్న పోరు అక్కడి ప్రజలకు నిత్యం జీవన్మరణ సమస్యగా మారింది. ఇప్పటికే ఆదేశం నుంచి 22 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. మరో 5.28 లక్షలమంది ఇతర పొరుగుదేశాలకు తరలి వెళ్లిపోయి అక్కడ ఆశ్రయం పొందుతున్నారు. శరణార్థులుగా కొందరు, వలసజీవులుగా కొందరు వివిధ రంగాల్లో పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అధికార దాహం, పదవీకాంక్ష ఒకవైపు, సామ్రాజ్య విస్తరణ కాంక్ష మరోవైపు ఇపుడు ప్రపంచ దేశాలను ఒక పెద్ద సమస్యగా పట్టిపీడిస్తోంది. ఇపుడు సూడాన్‌లో అయినా అటుతైవాన్ ఇతర చిన్న దేశాలనైనా ఇదే సమస్య వెంటాడుతోంది. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ఇప్పటికే రెండువేల మందికిపైగా చనిపోయారు. ఓపక్క అమెరికా, సౌదీ మధ్యవర్తిత్వం చర్యలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. అనేకసార్లు కాల్పుల విరమణకు అంగీకారానికి వచ్చినా ఎక్కడా కూడా అమలుకాలేదు. ఆఫ్రికా దేశం అయిన సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధంలో ప్రజలే సమిధలైపోతున్నారు. మరోవైపు కెన్యాలో ఈ అంతర్యుద్ధం ముగింపుకోసం చర్చలు ప్రారంభించినా వాటి ఫలితం కూడా ఎక్కడా కనిపించడంలేదు. ఈ అంతర్యుద్ధం ప్రభావం పొరుగుదేశాలపై పడుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక సంక్షోభంతో ప్రజలు అలమటించిపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు కొనలేని స్థాయికి చేరుకుంటున్నాయి. ప్రజల నిత్యజీవనం కడు దుర్భరంగా మారుతోంది. ఈ యుద్ధకాంక్ష కేవలం ఆధిపత్యం కోసమే అని నిష్కర్షగా చెప్పవచ్చు. నిర్దిష్టమైన షరతులకు లోబడి అధికార పంపిణీ అయినా జరగాలి. లేనిపక్షంలో శత్రు నిర్మూలన అయినా జరగాలి అన్నట్లుగా ఉంది ఇపుడు సూడాన్‌లో పరిస్థితి. సుమారు 25 మిలియన్ల మంది జనాభాకు ఇపుడు ఇతర దేశాల సాయం అవసరం అవుతోంది. ఆకలితో అలమటించలేక సమీపంలోని పొరుగు దేశాలకు పోవడమే వారికి లభించిన ఏకైక అవకాశంగా ఉంది. ఒకవిధంగా చెప్పాలంటే సూడాన్ ఇపుడు విధ్వంసమైన దేశంగా మారింది. నిత్యావసర వస్తువుల కోసం ప్రజలు షాపులను దోపిడీచేస్తున్నారు. ఆసుపత్రులు మూతపడుతున్నాయి. కొన్ని మార్కెట్లు అయితే ఈ రెండు గ్రూపుల మధ్య ధ్వంసం అవుతున్నాయి. సూడాన్‌లో ఈ పరిస్థితులు తాళలేని సుమారు 1.49లక్షలమంది పొరుగుననే ఉన్న ఛాద్ దేశానికి వలసపోయారు. మరి కొందరు ఇప్పటికీ పోతూనే ఉన్నారు. సూడాన్‌లోని దార్ఫర్ నగరం అయితే ఇపుడు పూర్తిగా స్మశానంగా మారిందని అక్కడి పౌరులే చెపుతున్నారు. తమదేశంలో ఇపుడు జీవించే వసతులు లేవని రెండు గ్రూపుల కుమ్ములాటలో దుర్భర జీవితాలతో అక్కడ కొనసాగడం కష్టంగానే మారుతోందని అందువల్లనే పౌరులు సమీపంలోని దేశాలకు శరణార్థులుగా పోవడం లేదా వలసలుపోయి అక్కడే పనులు చేసుకుని బతకడం మేలని భావిస్తున్నట్లు పౌరహక్కుల సంఘాలు చెపుతున్నాయి. ఏది ఏమైనా అధికార దాహం, పదవీకాంక్ష ఎంతటి బరితెగింపుకైనా వెనుకాడదన్నది ఇపుడు సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణలు తేటతెల్లం చేస్తున్నాయి. అంతర్జాతీయ సమాజం మేలుకోకపోతే ఈ పరిణామాలు ప్రపంచ విపత్తుకు సైతం దారితీస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికైనా సూడాన్‌లోని రెండు గ్రూపులను ఒకవేదికపైకి తెచ్చి సర్దుబాటుచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆ దిశగా లేకుంటే మరో ఉక్రెయిన్ యుద్ధంగా మారుతుంది. అగ్రరాజ్యాల విస్తరణ కాంక్షలను పక్కనపెడితే ఆర్థిక వనరులు అంతంతమాత్రంగా ఉండే సూడాన్ లాంటి దేశాల్లో కొనసాగుతున్న ఈ అంతర్యుద్ధం మరికొన్ని ప్రాంతాలకు విస్తరించకమానదు. ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారుతుందని చెప్పకతప్పదు.

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

# ప్రజావాక్కు



## ప్రజాధనం దుర్వినియోగం!

**ముఖ్యమంత్రి**గారు బటన్ నొక్కగానే ఖాతాలో డబ్బులు పడ్డాయేమో అని పేదప్రజలు బ్యాంకులచుట్టూ పనులు మానుకుని తిరుగుతున్నారు. అటు బ్యాంకు సిబ్బందికి సమాధానం చెప్పడం పెద్ద సమస్యగా మారింది. ఇచ్చే అరకొర పరిహారానికి రైతులు నెలల తరబడి బ్యాంకులు చుట్టూ తిరగడం చాలా బాధాకరం. ఈ బటన్ నొక్కుడు కార్యక్రమాలకు, ప్రచారానికి ప్రజాధనం ఎంతో ఖర్చుపెడుతున్నారు. లబ్ధి పొందుతున్న మహిళలు, వృద్ధులను బలవంతంగా తరలిస్తున్నారు. తాను చేస్తున్న మేలు ఏమిటో చెప్పకుండా ప్రతిపక్షాల వారిని కించపరిచే వ్యాఖ్యలు చేయడం పరిపాటి అయింది. ప్రసంగం మొదలు పెట్టగానే ప్రజలు పారిపోతున్నారు. ఇటువంటి లేకి చేష్టలతో ప్రభుత్వం అభాసుపాలవడం తప్పితే ఒనగూడే ప్రయోజనం శూన్యం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ట్రిపుల్ ఐటీలో మరణ మృదంగం

**నిర్మల్‌జిల్లా** బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకోవడం అందరినీ షాక్‌కి గురి చేస్తుంది. అసలు ట్రిపుల్ ఐటీలో ఏమి జరుగుతుంది అనే ఆరోపణలు వస్తున్నాయి. ఉన్నత చదువులు చదివిగొప్ప కొలువులు చేయాలని ఉన్న విద్యార్థులు పిట్టల్లారాలిపోతూ ఉన్నారు. తాజాగా లిఖిత హాస్టల్ భవనం నుండి దూకి ప్రాణాలు కోల్పోయిన విషయం అందరినీ కలచివేస్తోంది.ప్రభుత్వం అధికారులు బాసర ట్రిపుల్‌ఐటి విద్యార్థుల సమస్యలుపరిష్కరించాలి. వరుస మరణాలకు కారణాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## మంచినీటి ఎద్దడి

**రుతుపవనాలు** ఆలస్యం కావడం, ఎండలు విపరీతంగా ఉండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి సమస్య ఎదురవుతుంది. చాలావరకు బోర్లు కాసిన్ని జలాలనిచ్చి ఆగిపోతున్నాయి. మంచినీటి నల్లాలు సైతం గ్రామాలు, పట్టణాలలో రెండు,మూడు రోజులకొకసారి వస్తుండడంతోమంచినీటి ఎద్దడి ఏర్పడుతుంది.అసలే ఎండలు విపరీతంగా ఉండడంతో మంచినీరు ఎక్కువ అవసరం అవుతుంది. మంచినీటి నల్లాలు ప్రతిరోజు వచ్చే విధంగా చూసి మంచి నీటి ఎద్దడిని నివారించాలి. అవసరమైన చోట నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని పంపించాలి.

-తోట యోగేందర్, నల్గొండజిల్లా

## సాగునీటి కొరత

**లక్షలాది** మందికి తాగునీరు అందించాల్సిన తారకరామ తీర్థ సాగరం పనులు మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. పథకం ప్రారంభించి 15 ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ వ్యయం, గడువు ఎప్పటికప్పుడు పెంచుతున్నా పురోగతి లేదు. భూసేకరణలో జాప్యం, పనులకు అడ్డంకులు, కొలిక్కిరాని పునరావాసంతో అసలు ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే కాంట్రాక్టర్లు చేసిన పనులకు రూ. 7కోట్ల వరకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు ముందుకు రావడం లేదు. కుడికాలువ నిర్మాణానికి సేకరించిన భూములకు రూ.4 కోట్లవరకు పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు పనులు చేయనివ్వడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## విచారణ జరిపించాలి!

**కేంద్ర** హోంమంత్రి బిజెపి జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర పర్యటనలో రాష్ట్రప్రభుత్వంపై అనేక అవినీతి ఆరోపణలు గుప్పించారు. అయితే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరోవైపు ప్రతిపక్ష నేత ఆ ఆరోపణలపై చర్యతీసుకోమని డిమాండ్ చేస్తున్నారు. అలాగే రాజ్యాంగ సంస్థ కాగ్ కూడా అనేక అవకతవకలను ఎత్తిచూపడం పత్రికల్లో చూస్తున్నాం. ముఖ్యంగా మద్యం, ఇసుక వ్యాపారాల్లో అనేక కుంభకోణాలు పత్రికల్లో వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న అనేక జి.ఓ.లు న్యాయస్థానం ముందు వీగిపోవడం, ప్రభుత్వాన్ని తప్పుపట్టడం చూస్తున్నాం. ప్రధానమంత్రి ఎంతటి వారైనా అవినీతి కార్యక్రమాలను సహించేది లేదని తరచూ ఉద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి తమ ఆరోపణలపై కేంద్రదర్యాప్తుసంస్థ చేత విచారణ జరిపించాలి.బాధ్యతాయుత పదవుల్లోఉన్నవారు ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదు. ఈవిషయంలో కేంద్రహోం మంత్రిమౌనంవహిస్తే వారినైతిక నిబద్ధతప్రశ్నార్థకం అవుతుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

**రాష్ట్రంలో** శాంతి భద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయి. హత్యలు, అత్యాచారాలు,కిడ్‌నాప్‌లు,యాసిడ్‌దాడులు పెరిగిపోతున్నాయి. మరోవైపు సిసికెమెరాలు పనిచేయవు. వీధి దీపాలు వెలగవు. పోలీసు సిబ్బంది కొరత. ఎవరైనా న్యాయం కోసం రోడ్డెక్కితే పిచ్చివాళ్లని ముద్రవేసి చిత్రహింసలకు గురి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ కరవైంది. పోలీసుశాఖ రాజకీయ ఒత్తిళ్లతో నిర్వీర్యమైపోయింది.ఇలాంటి పాలన గతంలో చూడలేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# తొమ్మిదేళ్ల పాలనలో విద్య, వైద్యరంగాల్లో విప్లవం!

*2020మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర.*



ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో విప్లవాలకు ఓ అర్థం ఉంది. మనదేశంలో మాత్రం విప్లవాలకు మరోఅర్థం ఉంటుంది. భారతదేశంలో ప్రజల అభివృద్ధికి కంకణం కట్టుకుని విప్లవాలు సృష్టిస్తారు.అలా ఓ కురియన్ వైట్ రెవల్యూషన్ సృష్టించారు.చాలా మంది వివిధ రంగాల్లో విప్లవాలు సృష్టించి దేశాన్ని సమున్నతం చేశారు. కానీ రాజకీయ రంగంలో ప్రజల బతుకులు మార్చే రెవల్యూషన్‌లను దేశానికి స్వాతంత్య్రం వచ్చిన అరవై ఏళ్ల వరకు ఎవరూ సృష్టించలేకపోయారు. ఒక్క ప్రధాని మోడీ తప్ప.ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనలో చూస్తే వైద్య రంగంలో ఓ విప్లవం వచ్చింది. జిల్లాకో మెడికల్ కాలేజీ, ప్రపంచానికే వ్యాక్సిన్ అందించే శక్తిగా ఎదిగింది.విద్యారంగంలో రివర్స్ మైగ్రేషన్ అంటే ఇతర దేశాల వాళ్లు మన దగ్గరకు వచ్చి చదువుకుంటున్నారు. యేటా పది లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ రంగంలోనే కల్పిస్తోంది.ఇక ప్రైవేట్ రంగంలో ప్రభుత్వ విధానాలతో సృష్టింబడుతున్న ఉద్యోగాల సంఖ్య లెక్క వేయలేం. ఎలా చూసినా విద్య,వైద్య ఉద్యోగ రంగాల్లో మోడీ పాలన ఓ విప్లవం అని చెప్పకతప్పదు. దేశంలో ఏ ప్రధాని ఎదుర్కోనన్ని సవాళ్లను ఆరోగ్యరంగంలో ప్రధాని మోడీ ఎదుర్కొన్నారు. అందులో కొవిడ్ ఒకటి. కొవిడ్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల్లోని అనేక బలహీనతలను బహిర్గతం చేసింది. దానికి భారత్ కూడా మినహాయింపు కాదు. అత్యధిక జనాభా ఉన్నదేశంలో ప్రజల్ని కాపాడుకోవడం క్లిష్టమైన విషయం. భారతదేశం స్వతంత్రం సాధించి 75 సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మౌలిక సదుపాయాలను తీర్చిదిద్దలేకపోయింది. ప్రజలు పిట్టల్లా రాలిపోయే పరిస్థితి రాకముందే మోడీ ప్రభుత్వం మేల్కొంది. పౌరుల సంరక్షణ కోసం ఉద్దేశించిన ముఖ్యమైన మౌలిక సదుపాయాలను నిర్మించగలిగింది. మోడీ ప్రభుత్వ హయాంలో హెల్త్‌కేర్ రంగంలో అనేక మార్పులు చేయడం వల్ల ఇది సాధ్యమైంది. కొత్త వైద్య కళాశాలలను నిర్మించడం, ఇప్పటికే ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం, హాస్పిటల్ బెడ్‌ల సంఖ్యను విస్తరించడం వంటి ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ప్రభుత్వం గణనీయంగా పెట్టుబడి పెట్టింది.ముఖ్యంగా భారతదేశంలో గత తొమ్మిదేళ్లలో 302 కొత్త వైద్యకళాశాలలను స్థాపించారు. కొత్తగా తెలుగు రాష్ట్రాల్లో మరో 17కాలేజీలకు అనుమతి ఇచ్చారు.గత ప్రభుత్వాల విధానాల వల్ల మనకు వైద్యులు, ఇతర వైద్యనిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపం భారతదేశంలో నాణ్యమైన ఆరోగ్య సేవలకు ప్రధాన అవరోధంగా ఉండేది. అందువల్ల గత తొమ్మిదేళ్లలో వైద్య మౌలిక సదుపాయాలు, వైద్యనిపుణులను పెంచడానికి మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేసింది. 2014కి ముందు పదేళ్లలో కేవలం 150 మెడికల్ కాలేజీలు మాత్రమే నిర్మించారు. గత తొమ్మిదేళ్లలో దాదాపు 302కొత్త మెడికల్ కాలేజీలు నిర్మించారు.అంతేకాకుండా ఎంబిబిఎస్ సీట్లు కూడా రెండింతలు పెరిగి లక్షకుపైగా అందుబాటులోకి వచ్చాయి. అలాగే మెడిసిన్‌లో పిజి సీట్ల సంఖ్య కూడా 110శాతం పెరిగింది. వైద్యవిద్యవిస్తరణ కోసం జాతీయ వైద్య కమిషన్‌ను ఏర్పాటు చేశారు. వెనుకబడిన కులాలకు కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించి, వారి పిల్లలు డాక్టర్లు అయ్యేలా చేశారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలు కూడా డాక్టర్లు కావాలనే ఉద్దేశ్యంతో తొలిసారిగా భారతీయ భాషల్లో వైద్యవిద్యకు అవకాశం కల్పించడం ఓ చరిత్రగా చెప్పుకోవచ్చు. ఈ యేడాది బడ్జెట్‌లో 150కిపైగా నర్సింగ్ కాలేజీలను ప్రారంభించేందుకు నిధులుకేటాయించారు. ఐఎఎస్, ఐపిఎస్ సర్వీసుల్లా ఇండియన్ హెల్త్ సర్వీస్ ఆలోచన చేస్తున్న ప్రధాని దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి తీసుకొచ్చిన అద్భుతమైన పథకం ఆయుష్మాన్ భారత్.ఇది సమాజంలోని ఆర్థికంగా బలహీనవర్గాల నుండి 500 మిలియన్లకుపైగా ప్రజలకుఆరోగ్య కవరేజీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం సెకండరీ,తృతీయ కేర్‌హాస్పిటలైజేషన్ కోసం సంవత్సరానికి రూ.5 లక్షల వరకు నగదురహిత ఆరోగ్యబీమా కవరేజీని అందిస్తుంది. ఒక సంవత్సరం వరకు ఆస్పత్రిలో ఉన్న తర్వాత ప్రిస్క్రిప్షన్‌లను అందిస్తుంది. ఫలితంగా విపత్తు కలిగించే ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కవరేజీని అందించడంలో భారతదేశం గణనీయమైన పురోగతి సాధించింది.ప్రభుత్వం ఆగస్టు 2020లో నేషనల్ డిజిటల్ హెల్త్‌మిషన్‌ని ప్రారంభించింది.ఇది పౌరులందరికీ ఆరోగ్య రికార్డులు, ఇతర ఆరోగ్య సంరక్షణ సేవలతోసహా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని అందించే డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.భారత ప్రభుత్వం ఇండియన్ హెల్త్ సర్వీస్ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారు.భారతదేశంలో జిల్లా ప్రజారోగ్య వ్యవస్థను సమన్వయం చేయడానికి ఐఎఎస్ అధికారులతో సమానంగా ర్యాంక్ పొందిన జిల్లాకు ఒకరు చొప్పున 742 మంది 'ఐహెచ్ఎస్) అధికారులు అవసరం. ఆరోగ్యసంరక్షణ కేంద్రాలను నిర్వహించడానికి పౌరసేవ శాఖను సృష్టించడం ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున వైద్య, నర్సింగ్ కళాశాలలను పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలని ప్రధానమంత్రి సంకల్పం. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో 9000 కంటే ఎక్కువ జన్‌ఔషధి కేంద్రాలను ప్రారంభించింది. ప్రభుత్వం ప్రతిజిల్లాలో ఉచిత డయాలసిస్ పథకాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 1.5 లక్షలకుపైగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లను ప్రారంభించింది. స్వచ్ఛభారత్ అభియాన్‌కింద నిర్మించిన మరుగుదొడ్లు, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్,జల్‌జీవన్ మిషన్ కింద ప్రతిఇంటికి అందుబాటులో





ఉన్న నీటితో కోట్లాది మంది మహిళలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి రక్షణ పొందారు. మిషన్ ఇంద్రధనుష్ ఉచిత వ్యాక్సినేషన్ ద్వారా కోట్లాదిమంది మహిళలను తీవ్రమైన వ్యాధుల నుండి రక్షించింది.ఆయుష్మాన్ భారత్ యోజన మహిళలకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆస్పత్రిచికిత్సకు హామీఇచ్చింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన గర్భధారణ సమయంలో మహిళలకుఆర్థిక సహాయం అందచేస్తుంది.రాష్ట్రీయ పోషన్ అభియాన్ మహిళలకు పౌష్టికాహారాన్ని అందించడంలో సహాయపడింది.ఈ ఆర్థిక సంవత్సరంలో వైద్యశాఖకు రూ.89,155 కోట్ల నిధులను కేటాయించింది. అలాగే విదేశీ చదువు అంటే మనదేశంలో క్రేజ్. ఏదో ఓ దేశం వెళ్లి చదువుకోవాలని అనుకుంటారు. కానీ ఇప్పుడు చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రతిష్టాత్మక ఐఐటీల్లో చదువుకోవాలని కోరుకుంటున్నారు. విదేశాలకు వెళ్లే అవకాశం వచ్చినా పట్టించుకోవడం లేదు.విదేశాల నుంచి మనదేశంలో చదువుకోవడానికి వచ్చేవారి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. మోడీ2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త ఐఐటిలు,ఐఐఎంలు, ఐఐఐటిలు,ఎన్ఐడిలను కేంద్రం ప్రారంభించింది. ప్రతిసంవత్సరం ఐఐటి లేదా ఐఐఎమ్ స్థాపించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 ఐఐఎమ్‌లు, 23 ఐఐటిలు ఉన్నాయి. 2014లో భారతదేశంలో 723 విశ్వవిద్యాలయాలున్నాయి.2023 నాటికి 1,978కి పెరిగాయి. కళాశాలల సంఖ్య 36,634 నుండి 42,343కి పెరిగింది. 2021లో రికార్డుస్థాయిలో 71 భారతీయ విశ్వవిద్యాలయాలు ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్‌లో చోటు దక్కించుకున్నాయి. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ప్రకారం మూడు భారతీయ విశ్వవిద్యాలయాలు (ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీ, ఐఐఎస్‌సి బెంగళూరు) టాప్ 200లో ఉన్నాయి. ప్రపంచంతో పోటీపడేలా దేశ ప్రజలకు విద్యాసౌకర్యాలు అందించడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం వినూత్నమైన చర్యలు తీసుకుంది.స్టార్టప్ ఇన్నోవేషన్‌కు మద్దతుగా 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాల్లో 2,774 ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌లు స్థాపించారు. ఇంగ్లీష్ అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థుల స్కొలస్టిక్ పనితీరుకు ఆటంకం కలగకుండా చూసేందుకు ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రాలు ద్విభాషా, త్రిభాషా పాఠ్యపుస్తకాలను కింది నుంచే విడుదల చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో పది లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చివరిదశలో ఉంది. ఇందుకోసం విస్తృతంగా రోజ్‌గార్ మేళాలు నిర్వహించారు.ప్రభుత్వ అధికార పత్రాల ప్రకారం ప్రభుత్వంలో 34,65,000 ఉద్యోగాలున్నాయి. 2020 మార్చి నాటికి 8,72,243 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిలో 7,56,146 గ్రూప్ సి ఉద్యోగాలు. ఈ మధ్యకాలంలో రిటైర్ అయిన ఉద్యోగాలను కూడా కలిపి పదిలక్షల ఉద్యోగాలను మిషన్ మోడ్‌లో భర్తీ చేస్తోంది. కొందరు మాటలు చెబుతారు, కొందరు ప్రచారం చేసుకుంటారు. కానీ కొంత మంది మాత్రమే ఫలితాలను చూపిస్తారు. ఆ ఫలితాలు తమ జీవితాలను ఎలా మార్చాయో ప్రజలకు తెలుసు. అందుకే నేడు భారతదేశంలో అత్యధిక మంది ప్రజలు మోడీపాలనా విజయాల ఫలాలను పొందుతున్నారు. ఇదే ప్రజలపై, దేశంపై తొమ్మిదేళ్లలో నరేంద్రమోడీ వేసిన ముద్ర. ●

(రచయిత: ప్రధాన కార్యదర్శి)

# విద్య ద్వారా శాస్త్రీయ సమాజాన్ని నిర్మించాలి

జి. వెంకటేశ్వరరావు

నేషనల్ కౌన్సిల్‌ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను సిలబస్‌లోని ముఖ్యమైన చారిత్రక,సైన్స్ అంశాలను తొలగించి ముద్రించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఎన్సీ ఈఆర్టీ పాఠశాల విద్యార్థుల కొరకు సిలబస్‌ను రూపొందించి పాఠ్యపుస్తకాలను ముద్రిస్తుంది. దేశంలో 24వేల పాఠశాలలు ఎన్సీ ఈఆర్టీ పాఠ్యపుస్తకాలను బోధిస్తున్నాయి. లక్షల మంది విద్యార్థులు ఎన్సీ ఈఆర్టీ పుస్తకాలు చదువుతున్నారు. భారతదేశంలోనే 14 రాష్ట్రాలలో 19స్కూల్ బోర్డ్సు కూడా ఎన్సీ ఈఆర్టీ సిలబస్‌ను బోధిస్తున్నాయి. అంతేకాకుండా ప్రపంచంలోనే 26 దేశాలలో240 పాఠశాలలు ఎన్సీ ఈఆర్టీ సిలబస్ బోధిస్తున్నాయి. కొవిడ్ సందర్భంగా విద్యార్థులపై భారం తగ్గించాలని నెపంతో తాత్కాలికంగా తొలగించిన కొన్ని అంశాలను సిలబస్ రేషనలైజేషన్ పేరుతో శాశ్వతంగా తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కొత్త విషయాలను, వర్తమాన అంశాలను,నూతన ఆవిష్కరణలను సిలబస్‌లో చేర్చడం కొరకు మార్పులు చేర్పులు చేయడం సహజమైన విషయం కానీ తొలగించిన అంశాలను గమనించిన వారు ఎవరైనా ఇది ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వ రాజకీయ సిద్ధాంతానికి అడ్డంకిగా ఉన్న వాటిని తొలగించడమే ఈ వివాదానికి కారణం. సిలబస్ రేషనలైజేషన్ పేరుతో 9వ తరగతి, 10తరగతి సైన్స్‌టెక్స్‌బుక్స్ నుండి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని,రసాయన శాస్త్రంలో అతి ముఖ్యమైన అంశంగా భావిస్తున్న పిరియాడికల్ టేబుల్ కూడా తొలగించారు. 12వ తరగతి పాఠ్యపుస్తకం నుండి ముఖ్యమైన చారిత్రక అంశాలు మొగలుల పరిపాలన, మహాత్మాగాంధీ హత్య, 2002 గుజరాత్ అల్లర్లు, 11వ తరగతిలో లైఫ్ ఆన్ఎర్త్, 12వ తరగతి పొలిటిక్స్‌లో పాపులర్ మూమెంట్స్, థీమ్స్ ఇన్ ఇండియా దిస్టోరీ ఆఫ్ ఇండియన్ డెమోక్రసీ వంటి అంశాలతోపాటు అనేక అంశాలను తొలగించడం జరిగింది. తొలగించిన అంశాలను పరిశీలిస్తే శాస్త్రీయ ఆలోచనలను పెంపొందింపచేసే సైన్స్,చారిత్రక అంశాలను మార్చడం ద్వారా భావితరాలు ఆలోచన విధానాన్ని తమ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చడమే లక్ష్యంగా ఈ సిలబస్ తొలగింపులు సాగాయి అనే అనుమానాలు వస్తున్నాయి. ఈ భూమి మీద జీవిపుట్టుక గురించి, మానవుని పరిణామ క్రమం గురించి శాస్త్రీయంగా వివరించే ఏకైక సిద్ధాంతం, ఈ ప్రపంచంలో అత్యధిక శాస్త్రవేత్తలు ఆమోదించే సిద్ధాంతండార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం.మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి అతి ముఖ్యమైన సిద్ధాంతం. విద్యార్థులు ఈ జీవపరిణామ సిద్ధాంతం గురించి డార్విన్ గురించి తెలుసుకోకుండా పాఠశాలవిద్యను పూర్తి చేయడం అంటే జీవి పుట్టుక గురించి పురాణాలు మత గ్రంథాలలో తెలియచేసే అశాస్త్రీయమైన అంశాలతో వారి మెదళ్లను నింపడం కొరకే. ఇది భవిష్యత్తు తరాలు శాస్త్రీయ ఆలోచనలవైపు వెళ్లకుండా చూసే పెద్ద కుట్రలో భాగంగానే జరుగుతుందా? 2018లో పార్లమెంటులో అప్పటి మానవ వనరుల శాఖమంత్రి సత్యపాల్‌సింగ్ 'డార్విన్' జీవ పరిణామ సిద్ధాంతం పూర్తిగా తప్పు. మనిషి భూమి మీద పుట్టినప్పటి నుండి మనిషిగానే ఉన్నాడు. కోతి నుండి మనిషిగా మారడం అనేది ఎవరూచూడలేదు.అందువలన దీన్ని కరిక్యులం నుండి తొలగించాలి' అని పార్లమెంటు సాక్షిగా మాట్లాడారు. ఈ మాటలు నాడు దేశంలోనే అనేక మంది శాస్త్రవేత్తలు, పౌర సమాజం, పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా నేడు అధికారంలో ఉన్న కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి కూడా స్వయంగా అనేక సందర్భాల్లో అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేయడంలో తక్కువేమీ కాదు. బిజెపి ఎంపి ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ ఆవు మూత్రం బ్రెస్ట్ కేన్సర్‌ను నయం చేస్తుంది అని ప్రకటించారు. అంతేకాకుండా 2017లో ఆవు మూత్రం, పేడ, పాలు పైన పరిశోధనలు చేయడానికి కావాల్సిన ప్రాజెక్టులను ఆహ్వానించుట కొరకు 19 మంది సభ్యులతో కూడిన ప్యానల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని కొరకు 98కోట్ల రూపాయలను నిధులను కూడా కేటాయించడం వంటి అంశాలపై శాస్త్రీయ సమాజం తీవ్రంగా స్పందించడం జరిగింది. నేడు మానవుడు తన జ్ఞానంతో, శ్రమతో కనిపెట్టిన అనేక నూతన ఆవిష్కరణలను పురాణాల కాలంలో ఉన్నాయని సూడో సైన్సును ప్రచారం చేస్తున్న నేటి పాలకులు వాటిని చిన్నారుల మెదళ్లలో ఎక్కించేందుకు అనువుగా పాఠ్యపుస్తకాలలోని శాస్త్రీయ అంశాలను కూడా తొలగించే కుట్ర చేస్తుంది. పాలకులు మారుతుంటారు కానీ చరిత్ర మారదు. మొగలులు చరిత్రను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించినప్పటికీ తాజ్‌మహల్, ఫతేపూర్ సిక్రీ వంటి అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు, మొగలులు కాలం వాటి సాంస్కృతిక గుర్తులు ఈ దేశంలో విస్తరించి ఉన్నాయి.వాటిని ఎవరూ మార్చలేరు కదా? సమాజంలో అశాస్త్రీయ అంశాలను పెంపొందించడం,చరిత్ర వక్రీకరణలద్వారా సమాజంలో విభజనను తీసుకురావడం అనేది ఆ సమాజం అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతుంది. ●

# యువత ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడేదెప్పుడు!

మోటె చిరంజీవి

నేటి సమకాలీన ప్రపంచంలో ఆత్మహత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. దీనికి కారణాలేంటి? దీనికి కారణం ఎవరు? ఆత్మహత్య చేసుకోవడానికి, ఆ దిశగా ఆకర్షితులు కావడానికి ఎవరైనా ప్రేరేపిస్తున్నారా అనేది ఒకసారి దీనిని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. ఇందులో ముఖ్యంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో యువత శాతం ఎక్కువగా ఉంది. ఉక్కునరాలు, ఇనుప కండరాలు కలిగిన యువతే దేశానికి ప్రధానం అంటారు. ఈ కాలం యువతలో ధైర్యంసడలి, సమస్యలను ఎదుర్కోలేక, తల్లిదండ్రులకు కొన్ని విషయాలను చెప్పుకోలేక, తమలో తాము మదనపడుతూ కృంగి,కృశించి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలవల్ల ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. వీటిలో లవ్‌ఎఫైర్స్ ఎక్కువగా కనిపిస్తాయి. కొందరిలో ప్రేయసి మోసం చేసిందని, ప్రియుడు మోసం చేశాడని, మార్కులు తక్కువగా వస్తున్నాయని అయితే మరి కొందరిలో తల్లిదండ్రులు మందలించారని, ఉపాధ్యాయులు మందలించారనే ఉద్దేశ్యంతో ఇలాంటి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో ఎక్కువగా మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇందులో ఎక్కువగా 25-35 ఏళ్లలోపు వారు 33శాతం, 15-25 ఏళ్ల వయసు గలవారు 23శాతం, 35-45 ఏళ్ల వయసుగలవారు 21 శాతం ఉండటం ఆందోళన కలిగించే అంశం. అలాగే ఆత్మహత్యలకు పాల్పడే వారిలో 10-15 శాతం మంది క్షణికావేశంతో నిర్ణయం తీసుకుంటున్నారు. మరికొంత మందిని పరిశీలిస్తే పెళ్లిళ్లు చేసుకొని చాలీచాలని జీతాలతో వారి జీవితాలను చీకటిపాలు చేసుకొంటున్నారు.ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకొనే ఆలోచన లేక, ఆధారం లేక, ఎవరి ఆసరా దొరకక అప్పుల ఊబిలో చిక్కుకొని చనిపోతున్నారు. మన దేశానికి వెన్నెముక 'రైతు' అంటారు. అలాంటి రైతు నడ్డివిరిగే పరిస్థితి వచ్చింది. పంట దిగుబడి రావాలంటే పైరుకు ఎరువులు, మందులను అప్పు తెచ్చి కొడితే చివరకు మార్కెట్లోకి పంటను తీసుకెళ్తే గిట్టుబాటు ధరరాక, చేసేది ఏమీ లేక దిగులు చెంది ఉరితాళ్లకు ఊగుతున్నారు. ఇక వృద్ధుల విషయానికొస్తే అంటే 40పై చిలుకు వయస్సున్న వారిలో అత్త



కోడలు పోరు,అవ్వబిడ్డల పోరు, అయ్యకొడుకుల తగాదాలు, అన్నదమ్ముల తగాదాలు ఇలా ఉన్నాయి. భూమి కొరకు తగాదాలు, ఆస్తి కొరకు అల్లర్లు, నీడలేని నిరుద్యోగ యువకులు, అనాథల ఆర్తనాదాలు, ఆకలి కేకలు ఇవన్నీ కూడా క్షణికావేశంలో మానసిక కుంగుబాటుతో ఆత్మహత్యలకు గురవుతున్నారు. ఇలాంటి ఆలోచన ఉన్నవారు నిద్రపోరు, తెల్లవారుజామున 3-4 గంటలకే లేచి కూర్చుంటారు.ఆహారం సక్రమంగాతీసుకోరు. క్రమేణ బరువు తగ్గుతుంటారు. ఏ పనిలోనూ ఉత్సాహం చూపరు. పనులు వాయిదా వేస్తుంటారు. ఒంటరిగా గడిపేందుకు ఇష్టపడతారు. నేను చేయలేను, ఇది నా వల్లకాదు, నాతోనే ఇంట్లో ఉన్నవారికి కష్టాలు, ఈ జీవితం దండగ, చనిపోతే బాగుండు అనే ఆలోచనతో తమ అమూల్యమైన జీవితాన్ని అబాసుపాలు చేసుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే తాగుడుకు బానిసై, చెడు వ్యసనాలకు బానిసై,భార్య, పిల్లలను పోషించక, మీ మానాన మీరు బతకండి అన్నప్పుడు ఆ తల్లి, పిల్లలు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొంత మందిలో సూటిపోటి మాటలు వినడం ఇష్టంలేక,ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది మానసిక వైకల్యం, కుంగుబాటు, ఆందోళన, దురలవాట్లకు బానిసవడం వంటి వాటితోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.వీరిలో ఆత్మహత్య అనే ఆలోచన అప్పటికప్పుడు రాదు. ఏదో ఒక సందర్భంలో సన్నిహితులు, స్నేహితులు కుటుంబ సభ్యుల వద్ద వారు పడుతున్న కష్టాలను వేదనను, వారి దృష్టికి తీసుకు వచ్చినప్పుడు వారి మాటలను ఇతరులు తేలిగ్గా తీసుకోవడం వల్ల అది ఆచరణ వరకు వస్తుంది. దీనికి ఇతరులు అప్పుడే ధైర్యంచెప్పి అండగా ఉంటే ఆత్మహత్యలు చేసుకునే వారి సంఖ్య ఉండనే ఉండదు. దేనికైనా ఓపికుండాలి. సమస్యలు లేని మనిషి లేడు. మనిషికే కాదు భూమిపైనున్న ప్రతి ప్రాణికి కూడా దేని సమస్య దానికుంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి. ఎదుర్కోవాలంటే గుండెను సైతం బండరాయి చేసుకోవాలి.కొన్నింటిని వదిలేయాలి.కొన్ని త్యాగాలు చేయాలి. ప్రతి సమస్యకి పరిష్కారంఉంటుంది.కాబట్టి ఆ దిశగా ప్రయత్నంచేస్తే ఎంత పెద్ద సమస్య అయినా నీ ముందు చిన్నదిగానే కనిపిస్తుంది. మహామహులకే తప్పలేదు.అవమానాలు, అవరోధాలు, ఆటంకాలు అలాంటి వారు ఎలా పైకెదిగారు అనేది ఆలోచించాలి.మన టార్గెట్ ఏదైతే అనుకొంటామో ఆ టార్గెట్ మీద మనసు పెట్టు.జీవితం హాయిగా, ప్రశాంతంగా ముందుకు సాగుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
19-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 139, పేజీలు : 10+4 వెల : 6.50

తమిళ నటుడు విజయ్ కొత్త రాజకీయ పార్టీ! 5లో

ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి

# జెఇఇలో తెలుగు సత్తా


వావిలాల చిద్విలాస్ రెడ్డి (మొదటిర్యాంక్), రమేష్ సూర్యతేజ (2వ ర్యాంక్), బిక్కిన అభినవ్ చౌదరి (7వ ర్యాంక్)

## అడ్వాన్స్‌డ్ (2023)లో ఆలిండియా టాపర్‌గా తెలంగాణ విద్యార్థి వావిలాల చిద్విలాస్ రెడ్డి

బాలికల్లో నాగభవ్యశ్రీ టాపర్

టాప్-10లో ఆరుగురు తెలుగు విద్యార్థులు

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ప్రకటించిన ఐఐటి గువాహాతి

నేటి నుంచి జోసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం

23 ఐఐటీల్లో 16,598 సీట్లకు కౌన్సెలింగ్

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు ఈసారి కూడా తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన విద్యార్థి ఆలిండియా మొదటి ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకు గానూ 341 మార్కులతో జెఇఇ అడ్వాన్స్‌డ్-2023 టాపర్‌గా నిలిచాడు. టాప్-10లో ఆరుగురు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. ఆలిండియా 1, 2, 5, 7, 9, 10 ర్యాంకులను సాధించారు. ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్‌కు చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి సొంతం చేసుకోగా.. 2వ ర్యాంక్‌ను రమేష్ సూర్య తేజ, 5వ ర్యాంక్‌ను అడ్డగడ వెంకట శివరామ్, 7వ ర్యాంక్‌ను బిక్కిన అభినవ్ చౌదరి, 9వ ర్యాంక్‌ను నాగిరెడ్డి బాలాజీ రెడ్డి, 10వ ర్యాంక్‌ను యక్కంటి ఫణి వెంకట మనీందర్‌రెడ్డి ఉన్నారు. బాలికల కేటగిరీలో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన నాయకంటి నాగ భవ్యశ్రీ టాపర్‌గా నిలిచింది. 360 మార్కులకు గానూ 298 మార్కులతో బాలికల్లో టాపర్‌గా నిలవగా.. ఆలిండియాలో 56వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది.

జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 ఫలితాలను ఐఐటీ గువహాటి ఆదివారం ప్రకటించింది. జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో నేటి(సోమవారం) నుంచి ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే సాంకేతిక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ(జోసా) కౌన్సెలింగ్‌ను ప్రారంభించనుంది. దేశంలోని 23 ఐఐటీల్లో, 32 ఎన్ఐటీలు, 26 ట్రిపుల్ ఐటీలు, మరో 38 కేంద్రప్రభుత్వ నిధులతో నడిచే విద్యా సంస్థల్లో సీట్లను జోసా కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న జోసా కౌన్సెలింగ్ 38 రోజుల పాటు కొనసాగనుంది. సుమారు 40వేల వరకు సీట్లను భర్తీ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా జూన్ 4న జెఇఇ-2023 అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 1,89,744 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో పరీక్షకు 1,80,372 మంది రెండు పేపర్లకు హాజరయ్యారు. వారిలో 43,773 మంది అర్హత సాధించినట్టు ఐఐటీ గువహాటి ప్రకటించింది. ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ జోన్‌కి చెందిన వావిలాల చిద్విలాస్ రెడ్డి 360 మార్కులకుగానూ 341 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. బాలికల విభాగంలో హైదరాబాద్ జోన్‌కి చెందిన నాగభవ్యశ్రీ 360 మార్కులకు గానూ 298 మార్కులను సాధించి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. పరీక్షకు బాలురు 1,46,111 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,727 మంది పరీక్షకు హాజరయ్యారు.. వారిలో 36,264 మంది అర్హత సాధించారు. ఇక బాలికల విషయంలో 43,633 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 40,645 మంది పరీక్షకు హాజరయ్యారు.. అందులో కేవలం 7509 మంది మాత్రమే అర్హత సాధించారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ నుంచి 10,432 మంది, ఐఐటీ ఢిల్లీ జోన్ నుంచి 9290 మంది, ఐఐటీ బాంబే జోన్ నుంచి 7957 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్-2023కి అర్హత సాధించారు.

**దేశంలో అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు..**

23 ఐఐటీల్లో 16,598 సీట్లు, 31 ఎన్ఐటీల్లో 23,994 సీట్లు.. 26 ఐఐఐటీల్లో 7126 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 6,759 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో మహిళలకు సూపర్ న్యూమరరీ కోటా కూడా అమలు కానుంది. ఐఐటీల్లో 1,567 సీట్లు.. ఎన్ఐటీల్లో ≫7



# ఎండ మంటల్లో జనం విలవిల

## ఎపి, తెలంగాణ సహా 10 రాష్ట్రాల్లో తీవ్రమైన వడగాడ్పులు

దేశవ్యాప్తంగా గత మూడురోజుల్లో 98 మంది మృతి

ఎపిలో 45 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

వేడిగాలులు మరో మూడురోజులు అధికం, తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్18:** దేశంలో మాడుపగిలేలా ఎండలు దంచికొడుతున్నాయి. జూన్ మాసం సగం గడిచిపోయినా ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఎండలకు తోడు వేడిగాలులు వీస్తున్నాయి. ఇలా దేశ వ్యాప్తంగా పలు జిల్లాల్లో కొన్ని రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాబోయే పది రోజుల్లో పది రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాదిన వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో అధిక ఉష్ణోగ్రతలకు అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత మూడు రోజుల్లోనే వడదెబ్బ కారణంగా అక్కడ 54 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్క బలియా జిల్లాలోనే గడిచిన 24 గంటల వ్యవధిలో 34 మంది చనిపోవడం కలవరపెడుతోంది. మరోవైపు బిహార్‌లోనూ 44 మంది వడదెబ్బ కారణంగా చనిపోయినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. యూపీలోని అనేక ప్రాంతాల్లోకొన్నిరోజులుగా 40 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ముఖ్యంగా ≫7

# 'ఆడుదాం ఆంధ్ర' అక్టోబరు 2 నుంచి

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్త ప్రతినిధి:** 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ప్రభుత్వం క్రీడా సంబరాలు నిర్వహిస్తోంది.వీటిని అక్టోబరు 2 నుంచి నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు,ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్రా 2023-28 క్రీడా విధానంపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించినట్లు తెలిపారు, గ్రామ,వార్డు సచివాలయాల స్థాయి నుంచి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి అన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కోకో,కబడ్డీ వంటి క్రీడలతో పాటు ఇతర సంప్రదాయ క్రీడల పోటీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేలా, క్రీడారంగంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేలా క్రీడా విధానం ఉండాలని జవహర్‌రెడ్డి అన్నారు. సమావేశంలో క్రీడలశాఖ, శాప్ అధికారులతో పాటు ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు, కెఎస్‌భారత్‌కుడా పాల్గొన్నారు.

# నగరాలకు దీటుగా పల్లెలు

- గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగం
- మెరుగైన సేవలకోసం మరిన్ని సంస్కరణలు
- కలెక్టర్, పై అధికారుల పర్యవేక్షణలో గ్రామ సచివాలయాలు
- వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ: సిఎం జగన్



**విజయవాడ,జనవరి18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి పల్లెను పట్టణాలకు,నగరాలకు దీటుగా సమస్త ఆధునీక సదుపాయాలు కల్పించే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ప్రతి పల్లెలోను విధిగా అంతర్జాలం వ్యవస్థ, డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకు నిర్దిష్ట వ్యవధిని ఏర్పాటు చేసుకుంది.పల్లెల ప్రగతి కోసం అమలు చేస్తున్న కార్యాచరణను సిఎం జగన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సమాచార శాఖ అందిస్తున్న సమాచారాని అనుసరించి అధికారులతో సిఎం టచ్‌లో ఉంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో మెరుగైన సేవలను అందించేందుకు సంస్కరణలు చేపడుతున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో అంతర్జాల వినియోగంతో పాటు పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డుసచివాలయాల పనితీరు బాగుండేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేసామన్నారు. సచివాలయాల్లో సేవలకు సంబంధించి ప్రజా ఫిర్యాదులను నేరుగా 1902 నంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. గ్రామీణ వ్యవస్థలో మౌలిక దిశలో మార్పులు అమలుకు సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో అధికారులతో సిఎం జగన్మోహనరెడ్డి అనుసంధానమవుతూ రాష్ట్రం సుస్థిర సమగ్రాభివృద్ధినిసాధించేందుకు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 లక్ష్యాలను అందుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలన్నారు. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో ఐక్య రాజ్యసమితి, అనుబంధవిభాగాలు సహా ప్రపంచ స్థాయి సంస్థల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజల ముంగిటకు పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తీసుకునివచ్చే క్రమంలో గ్రామ సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తున్న పాత్ర అపూర్వమన్నారు. మండల స్థాయిలో ఉన్న ఉద్యోగి దీన్ని పర్యవేక్షించాల్సి వుంటుందన్నారు. రైతు భరోసా కేంద్రాల పట్ల డేటా క్రోడీకరణ అంశంపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో చేస్తున్న ఇ-క్రాపింగ్ వంటి డేటాను కుడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు,ఇలా గ్రామాల్లోని ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఇంటర్నెట్ పనితీరుపై అధికారులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలన్నారు. పనితీరు సమర్థవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్, యునెస్కో వంటి సంస్థలతోకుడా భాగస్వామ్యాన్ని కలుపుకుని మనం ముందుకు నడవాల్సి వుందన్నారు.ఈ క్రమంలో మనం ఎంతవరకు లక్ష్యాలను చేరుకుంటున్నామనే అంశంలో అత్యంత అవగాహన అవసరమన్నారు. లోపాలేమిటో ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. వాటిని సరిదిద్దుకోవాలన్నారు. నిరంతరం మనం ప్రతి ≫7



# దేశచరిత్రలో 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,జూన్ 18:** దేశచరిత్రలో అత్యవసర పరిస్థితికాలం చీకటి యుగమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి మద్దతిచ్చే వారిపై అకృత్యాలుజరిగాయని ఆయన గుర్తుచేసారు. ప్రతినెలా మూడో ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ ఈసారి రెండో ఆదివారం నిర్వహించారు. అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన కారణంగా ఈసారి ఒక వారం ముందుగానే మోడీ మన్‌కీబాత్‌లో పాల్గొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లిలాంటిదని, ఇక్కడ రాజ్యాంగమే అత్యున్నతమైనదని, ప్రజాస్వామ్య ≫7

# 23 నుంచి 'అనంత'లో చంద్రబాబు బస్సుయాత్ర

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23వ తేది నుంచి అనంతపురం జిల్లాలో బస్సు యాత్ర నిర్వహించనున్నారు. టిడిపి కార్యకర్తల్లో జోష్ నింపనున్నారు. గత నెలలో టిడిపి యువనేత నారా లోకేష్ జిల్లాలో పాదయాత్ర నిర్వహించి టిడిపి కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆయన నియోజకవర్గాల్లో అధికార వైఎస్సార్సీ ఎమ్మెల్యేలపై విమర్శలు గుప్పించారు. ఒకవైపు అధికార వైసీపీ అవినీతిక్రమాలను విమర్శిస్తూ మరోవైపు టిడిపి కార్యకర్తలను అక్కున చేర్చుకునేందుకు నారా లోకేష్ యత్నించారు. ప్రస్తుం అదే టెంపోను కొనసాగించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బస్సు యాత్రకు శ్రీకారంచుట్టాలని అందులో అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.

ఒకవైపు ఇప్పటికే కోస్తా జిల్లాలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జనంలోకి వెళ్లి ప్రభుత్వంపై నిప్పులు కురిపిస్తున్నాడు. మరోవైపు అదే స్థాయిలో ప్రజల్లో దూసుకెళ్లేందుకు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 23 నుంచి అనంతపురం జిల్లా కదిరి నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.

టిడిపి అధినేత చంద్రబాబు బస్సు యాత్ర సంబంధించి అధికారికంగా షెడ్యూల్ ప్రకటించాల్సి ఉంది. టిడిపి వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల వారీగా చంద్రబాబునాయుడు బస్సు యాత్ర వివరాలు ఇలా ఉన్నాయి..

ఈ నెల 23న కదిరి, 24న పుట్టపర్తి, 25 పెనుకొండ, 26 మడకశిర, 27న కళ్యాణదుర్గం, 28న రాయదుర్గం, 29న ఉరవకొండ, 30న అనంతపురం, 31న రాప్తాడు, జులై 1న శింగనమల, జులై 2న గుంతకల్లులో నిర్వహించనున్నారు.


ఆదివారం రాపూరు మండలంలోని తెగచర్ల గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో లోకేష్

# అధికారంలోకి రాగానే పెండింగ్ సాగు ప్రాజెక్టులు పూర్తి

## రైతులతో ముఖాముఖిలో నారా లోకేష్

**నెల్లూరు (రాపూరు,)జూన్18ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో వున్న సాగునీటి ప్రాజెక్టులు అన్ని పూర్తి చేస్తామని నారా లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా రాపూరు మండలంలోని తెగచర్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు చెంతనే సోమశిల,కండలేరు ప్రాజెక్టులు వున్న ఇక్కడ చుక్క నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, నాసిరకం విత్తనాలు రైతులకు విక్రయిస్తున్నారని, రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు,మందులు సరిగా పంపిణీ చేయడం లేదంటూ లోకేష్‌కు విన్నవించారు. ఇందుకు లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రికి రైతుల సమస్యలు అక్కర లేదని నెలలకు ఒకసారి బయటకు వచ్చి ఒక బటన్ నొక్కి వెల్లిపోతారని ఎద్దేవా చేశారు. ఈ జిల్లాలో వున్న వ్యవసాయ శాఖ మంత్రి సోంత జిల్లా రైతులనే పట్టించుకోవడం లేదని ఇక ఇతర జిల్లాల రైతులన ఎమి పట్టించుకుంటారని ప్రశ్నించారు.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు పెట్టుబడి తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని, అలాగే వ్యవసాయ రంగంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని చెప్పారు. హార్టీకల్చర్, పాడి పరిశ్రమ, పట్టుపరిశ్రమ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కర్యాక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,వెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,టిడిపి నేతలు డాక్టర్ బోలగర్ల మస్తాన్ యాదవ్,పెళ్లకూరు శ్రీనివాసుల రెడ్డి, రాపూరు మండల టిడిపి అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, నువ్వుల శివరామకృష్ణ, పచ్చిగళ్ల రత్నం,కోండ్లపూడి రాఘవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో నిత్యాన్నప్రసాదాలకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

## గో ఆధారిత వ్యవసాయం చేసే రైతులకు టిటిడి సహాకారం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలను ప్రోత్సహించే దిశగా, గోఆధారిత వ్యవసాయం చేసే రైతులకు సహాకారం అందించేందుకు తిరుమలతిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఇప్పటికే ఏడుకొండల వేంకటేశ్వరునికి ప్రతిరోజూ మూడుపూటలా రుచిగా శుచిగా భక్తితో తయారుచేస్తున్న నిత్యనైవేద్యప్రసాదాలను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులనే వినియోగిస్తున్నారు. ఇకపై రానున్న రోజుల్లో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ్డిస్తున్న నిత్యాన్న ప్రసాదాలను ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులను వినియోగించాలని ఇప్పటికే టిటిడి బోర్డు నిర్ణయించింది.

రసాయనాలు వాడని, ఎరువులు వాడని వ్యవసాయంతో పండించిన ఆరోగ్యకరమైన ఆహారపంటలతో ఉత్పత్తిచేసిన 12రకాల ఉత్పత్తులను సేకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిమగ్నమైంది. ఆంధ్రప్రదేశ్ రైతుసాధికారసంస్థ, మార్క్‌ఫెడ్‌లతో ఒప్పందం కుదుర్చుకుని ధరల నిర్ణయంపై బోర్డు సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సనత్‌కుమార్‌లతో కమిటీ అధ్యయనం మొదలుపెట్టింది. గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో తిరుమలేశునికి నిత్యనైవేద్యం, ఇతర ప్రసాదాలు తయారీకి వీలుగా 12 రకాల ఆహారపదార్థాలు అవసరమవుతాయి. రానున్న రోజుల్లో బియ్యం, శనగలు, బెల్లం, కందిపప్పు, పెసలు, పసుపు, వేరుశనగ, మిరియాలు, ధనియాలు, ఆవాలు, చింతపండు, కందిపప్పు సేకరించేందుకు నిర్ణయిం ≫7

# సిబిఐ విచారణకు హాజరైన అవినాష్

## వివేకా హత్య కేసు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి వరుసగా రెండవ రోజూ సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ పొందిన తరువాత కోర్టు ఆదేశాల మేరకు ప్రతీ శనివారం ఆయన కోఠిలోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సి వుంది. ఇప్పటి వరకు వరుసగా రెండు వారాలు హాజరైన అవినాష్ రెడ్డి మూడవ శనివారమైన 17వ తేదీన ఉదయం పది గంటలకు హాజరై సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వివేకా హత్య సమయంలో జరిగిన కొన్ని అను మానస్పద ఘటనలపై సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారు. దీని తరువాత ఆదివారం ఉదయం మరోసారి విచారణకు రావాలని ఆదేశించడంతో పాటు కొన్ని డాక్యు మెంట్లను తేవాలని కోరారు. సిబిఐ అధికారుల ఆదేశాల మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు సిబిఐ కార్యాలయానికి వచ్చి అధికారులు కోరిన డాక్యుమెంట్లను అందజేశారు. ఆదివారం నాడు ఆయన 20 నిమిషాల పాటు సిబిఐ కార్యాలయంలో వుండి వెళ్లిపోయారు.

# గ్యాంగ్ రేప్ నిందితుల అరెస్ట్

## అందరూ నేర చరిత్ర కలిగినవారే , నలుగురు రౌడీషీటర్లు. ముగ్గురు విద్యార్థులు, ఇద్దరు పోలీసు పిల్లలు

**నెల్లూరు (క్రైం), జూన్ 18, ప్రభాతవార్త:** నగరంలో సంచలనం రేపిన గ్యాంగ్ రేప్ 8 మంది ముద్దాయిలను (కోకుల భాను విష్ణువర్ధన్ అలియాస్ లడ్డ సాయి, యుగంధర్ అలియాస్ యుగ, ఆరవ భూమి సుజన్ కృష్ణ అలియాస్ చింటు, కోకుల భాను సాయి వర్ధన్, షేక్ హుస్సేన్ భాష అలియాస్ కెటిఎం, మామిడి సాయి సాత్విక్, కరాటు అజయ్, కంచర్ల రేవంత్) అరెస్టు చేసిన సందర్భంగా ఆదివారం సాయంత్రం నగర డిఎస్పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల 10వ తేది మధ్యాహ్నా సమయంలో పొగతోట ప్రాంతంలో ఒక వివాహితను కత్తులతో బెదిరించి ఆటోలో కిడ్నాప్ చేసి నగర శివారు ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు సమాచారం రావడంతో ఐదవ నగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న జిల్లా ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి, ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలించి ఎట్టకేలకు నిందితులను గొలగమూడి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో జిల్లా అడిషనల్ ఎస్పి హేమావతి ఆదేశాలు మేరకు నగర డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో వేదాయపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంటనారాయణ వారిని అరెస్టు చేయడం జరిగిందని నగర డిఎస్పి తెలిపారు. వివరాలకు వెళితే ఈ కేసులో ముద్దాయిలందరి వయస్సు సుమారు పాతికేళ్లలోపే ఉండడం గమనార్హం. ముద్దాయిలులో నలుగురు నేర చరిత్ర కలిగి రౌడీ షీట్ వుందని, కొన్ని కేసులలో జైలు జీవితం గడిపినట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు నగరంలోని ఇంజినీరింగ్ కాలేజీలో తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యను చదువుతున్నట్లు మరొక విద్యార్థి రెండవ సంవత్సరం డిగ్రీ చదువుతున్నట్లు వివరించారు. మొత్తం తొమ్మిది మంది ముద్దాయిల్లో నలుగురు బెంగళూరులో ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి ప్రత్యేక బృందం అరెస్ట్ చేసినట్లు, మరొక నలుగురు ఆదివారం ఉదయం గొలగమూడి క్రాస్ రోడ్ సమీపంలో సంచరిస్తున్నట్లు సమాచార రావడంతో అక్కడికి వెళ్లి ప్రత్యేక బృందం అరెస్ట్ చేసినట్లు, మరొక నలుగురు ఆదివారం ఉదయం గొలగమూడి క్రాస్ రోడ్ సమీపంలో సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మరొక ముద్దాయి జగదీష్ అలియాస్ డియో సాయి పరార్‌లో ఉన్నట్లు అతని అరెస్టు చేసేందుకు ప్రత్యేక హోదా ఇచ్చినట్లు వివరించారు. నిందితులందరినీ రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తామని ఈ కేసు దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధ వహించి ముద్దాయిలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్, ఏఎస్ఐ ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుల్స్ గోపాల్, నాగరాజు, గురు మహేష్, శ్రీనివాసులు, మాలకొండయ్యలను జిల్లాఎస్పి అభినందించారు.



నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు




## 21న ఆస్థాన మండపంలో యోగా

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 21వతేదీ బుధవారం తిరుమలలోని ఆస్థానమండపంలో యోగా కార్యక్రమం జరగనుంది. ఆ రోజు ఉదయం 6నుండి 8గంటల వరకు ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో యోగా శిక్షకులు ఇందులో యోగాసనాలు, వాటి వల్ల శారీరకంగా, మానసికంగా కలిగే ఉపయోగాలను తెలియజేస్తారు. టిటిడి ఉద్యోగులు,భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## లోకశ్రేయస్సుకోసం 29నుండి చతుర్వేద హావనం

### 35మంది రుత్వికులు వారంరోజులు కార్యక్రమం



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** లోకశ్రేయస్సు కాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం మైదానంలో ఈనెల 29వతేదీ నుండి శ్రీనివాస చతుర్వేద హావనం"నిర్వహిస్తోంది. ధార్మికసంస్థ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. వారంరోజులు పాటు జరిగే ఈ చదుర్వేద హావనం సదస్సుకు దాదాపు 35మంది రుత్వికులు పాల్గొంటున్నారు. ఈ ఏర్పాట్లపై ఇప్పటికే టిటిడి జెఇఒ సదాభార్గవి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ వారంరోజుల కార్యక్రమానికి హాజరవుతున్న 35మంది రుత్వికులకు వసతి, భోజన సదూపాయాలు ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేస్తారు. హోమం నిర్వహణకు అవసరమైన ద్రవ్యాలుముందుగానే సిద్ధం చేసుకునే దిశగా ప్రణాళికలు రూపొందించారు.

## ఉప్పాల రామ్ ప్రసాద్ భౌతిక కాయానికి సిఎం జగన్ నివాళి



ఉప్పాల రామ్‌ప్రసాద్ భౌతిక కాయానికి సిఎం జగన్ నివాళి అర్పిస్తున్న దృశ్యం

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పెడన మండలం కూడూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సిపి సీనియర్‌నేత, తనకు సన్నిహితుడు ఉప్పాల రామ్‌ప్రసాద్ భౌతిక కాయానికి సిఎం జగన్ స్వయంగా నివాళులర్పించారు. ఉప్పాల రామ్ ప్రసాద్ పార్టీలో అత్యంత బాధ్యతయుతంగా పని చేస్తూ వైఎస్సాఆర్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్నారు.ఆయన మరణ వార్త తెలియడంతో సీఎం జగన్ తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి హెలికాప్టర్‌లో కూడూరు చేరుకున్నారు.

ఉప్పాల భౌతిక కాయానికి పుష్పగుచ్ఛం సమర్పించి, నివాళులర్పించారు.ఉప్పాల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.వారికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.

# భోళాశంకరుని దర్శనానికి నిరీక్షణ

## రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయ కుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు.ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కంచుగడప వద్ద తిష్టవేసి దళారుల ఆట కట్టిం చారు. ఆలయంలో రోజు రోజుకు దళారుల దందాలు పెచ్చుపెరిగి పోతున్నాయి. వారి ఆగడాలు మితిమీరి పోతున్నట్లు గుర్తించి కట్టడికి చర్యలు తీసుకున్నారు.

**ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు,డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు సుమతి లు సమీక్షించుకున్నారు. విమర్శలు,ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. అధికారులు ఎంత కట్టడి చేసినా కొందరు దళారులు తమ పంధానుమార్చుకోలేదు. ఎవరు పిఆర్‌ఓ కార్యాలయం, ఎవరు దళారులో అర్థం కాని పరిస్తితి, ఈ నేపథ్యంలో ఆదివారం అమావాస్య కావటంతో ఇక్కడ భక్తుల రద్దీని గుర్తించి పొద్దుపొడవక ముందే ఇద్దరు ఇద్దరు అధికారులు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ సాగర్‌బాబు, ఆయన సహచరులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు.ఇక ఇఓ సుమారు 4గంటల పాటు కంచుగడప వద్ద నిల్చోని క్రమబద్ధీక రించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చోని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు.ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటీ, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు ఎండలను సైతం లెక్క చేయక వేలమంది పూజలుజరిపించుకున్నారంటే రద్దీ అర్థమౌతుంది.



కంచుగడప వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్, ఇఓ,డిప్యూటీ పరిశీలిస్తున్న దృశ్యం

**వేసవి, వరుస సెలవులతో పెరిగిన రద్దీ:** రాష్ట్రంలో వేసవి సెలవులు రావటం, పరీక్షా ఫలితాలు వెలువడటం, కర్నాటకలో ఎన్నికల సందడి, తమిళనాడు నుంచి వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు.అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఇఓ పసి బిడ్డలకు పాలు, వృద్దులు,మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు.అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడు,ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూటిరి సిబ్బంది సహకరించారు.

# నేటి నుంచి లలితా సుందరి కోటి కుంకుమార్చన



సీతారాముల ఉత్సవర్లను మోస్తున్న ఆర్‌డిఓ కె.యస్ రామారావు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో విరాలజిల్లుతోంది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన టూరిస్టు బస్టాండు సమీపంలో శ్రీసీతారామ పంచాయతన మందిరాన్ని స్థానిక బ్రాహ్మణులు నిర్మించారు. ఇక్కడ నిత్యధూప దీప నైవేద్యాలతో విరాలజిల్లుతుంది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని బ్రాహ్మణులు సీతారాముల ఉత్సవర్లను అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.ఊరేగింపు సన్నిధివీధి, రాజగోపురం,తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధి, బజారువీధిలో ఊరేగించారు. కుసుమ నరసింహాచారిటబుల్ ట్రస్టు సారథ్యంలో శ్రీ సీతారామపంచయతన మందిరాన్ని నిర్మించారు. నిర్వహణకు ప్రత్యేక ఆలయ కమిటిని నియమించుకున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్మించిన సీతారామపంచాయత మందిర ఆలయ కమిటి సారథ్యంలో సోమవారం నుంచి శ్రీలలితా త్రిపుర సుందరీ అమ్మవారి కోటి కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిటి తెలిపారు.ఆలయ ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కుంకుమార్చన జరిపి మధ్యాహ్నం 12గంటలకు నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా ఈ నెల 29నుంచి జూలై 9 వరకు శ్రీ వాల్మికి రామాయణ పారాయణ సహిత వాహన పూర్వక మహాయజ్ఞం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమాలను దార్మిక వాదులు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. సీతారాముల గ్రామోత్సవంలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కె,యస్ రామారావు, వేదపండితుడు ప్రభాకర్ శర్మ సారథ్యంలో సాగింది.

# జిపిఎస్‌కు ఒప్పుకోం

## సిపిఎస్ రద్దు పోరాట సంఘ నాయకులు



సిపిఎస్ రద్దు పోరాట సంఘాల నాయకులు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకుని వస్తామంటున్న జిపిఎస్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించబోమని సిపిఎస్ రద్దు పోరాట సంఘాల నాయకులు వెల్లడించారు.ప్రభుత్వ నూతన ప్రతిపాది విధానానికి నిరసనగా సిపిఎస్ రద్దు చేయాలని ఈ నెల 19,26 తేదిల్లో స్పందన కార్యక్రమంలో రెఫరెండం ఇస్తామని సిపిఎస్ఇఎ గౌరవ కార్యదర్శి బాజీ పఠాన్ డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాని డిమాండ్ చేసారు.అప్పటి వరకు అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి ఐక్య పోరాట చేసాఒత్తమన్నారు. జిపిఎస్‌ను స్వాగతించిన నాయకుల్లో ఏ సిపిఎస్ ఉద్యోగి లేరని నేతలు తెలిపారు, జెఎసి నేతలు స్వార్థం కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. పోరాట కార్యచరణను ఆయా సంఘాలు ప్రకటించాయి.తమ ఆందోళన కార్యక్రమాలో భాగంగా జూలై 8న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేస్తామన్నారు. జెఎసి నేతలకు ముందుగాఆ జిపిఎస్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేయాలని డిమాండ్ చేసారు.అది విజయవంతమైతే మిగిలిన ఉద్యోగులకు అమలు చేయాలని సూచించారు.నిబంధనల అడ్డంకులు తొలిగించి ఒప ్పంద కార్మికులను, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులందరికి పర్మినెంట్ చేయాలని ఆ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి నాయకుడు నాగేశ్వరరావు కోరారు.ఈ విషయంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతుంది నిజం కాదన్నారు.త్వరలోనే ప్రభుత్వం స్పందించకుంటే ఛలో విజయవాడకు తాము సిద్ధమని హెచ్చరించారు.

# ధర్మకర్తల మండలి తీర్మానాలు బుట్టదాఖలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో మళ్లీ బదలీలు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో లోపాలను,అవకతవకలను సరిదిద్దుటకు ప్రభుత్వం ధర్మకర్తల మండలిని నియమించింది.అయితే ఇక్కడ ధర్మకర్తల మండలి, అధికారుల మధ్య సమన్వయం కుదరటం లేదు. ఈ సమస్యను పరిశీలించి ఇద్దరి మధ్య సమన్వయం కుదిర్చాల్సిన పాలకులు పట్టించుకోవటం లేదు. దాంతో అధికారులు, ధర్మకర్తల మండలి ఎవరికి వారే అన్నట్లు మారింది. ఇక్కడి అధికారులకు ధర్మకర్తల మండలిఅంటే లెక్కలేదు. ఏ నిర్ణయం అయినా వారికి తెలియకనే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ధర్మకర్తల మండలి ఏర్పడి 15 నెలలకుమూడు సమావేశాలు మాత్రమే శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలతో పాటు జరిగాయంటే ఇక్కడి పాలకమండలికి అధికారులు ఎంతటి విలువ ఇస్తున్నారో అర్థమౌతుంది.ఇక ఇటీవల సమావేశం జరుపుకొనుటకు చైర్మెన్ సాక్షాత్తు ఇఓకు దరఖాస్తు చేసిన రెండు నెలలకు ఏర్పాటు చేసారంటే ధర్మకర్తల మండలి ఉత్తరానికి ఎంతటి గుర్తింపు ఇస్తున్నారో అర్థమౌతుంది. అధికార పార్టీ ప్రభుత్వం నామినేట్ చేసిన ధర్మకర్తల మండలి నామ్‌కే వాస్తే అన్నట్లు మారింది.

**తీర్మానం తీర్మానమే:ఆచరణ ప్రశ్నార్థకమే!:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మరో సారి బదలీలు జరిగాయి. ధర్మకర్తల మండలి సమావేశం ఈ నెల 12న జరిగింది.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి తమ దృష్టికి తీసుకురాకుండా బదిలీలు చేయరాదని తీర్మానం రాసారు.అయితే సరిగ్గా 5రోజుల్లో జరిగిన బదిలీలు ధర్మకర్తల మండలి దృష్టికి రాకుండానే జరిగాయంటే ఇక్కడ ధర్మకర్తల మండలి పరిస్థితి ఏమిటో? అంతేకాక ఇద్దరి మధ్య సమన్వయం సహాకారం ఎలా ఉందో అర్థమౌతుంది.ఈ నేపథ్యంలో శనివారం నాటి బదిలీల్లో 34 మందిని బదిలి చేసారు.డెప్యూటీ ఇఓగా వెంకటసుబ్బయ్య రావటంతో శాఖల బదిలీలు అనివార్యమైంది. కీలక శాఖలకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటసుబ్బయ్య డెప్యూటీ ఇఓకు అన్ని ఫైళ్ల పరిశీలించేందుకు బాధ్యతలు అప్పగించారు.ఎసి,ఎఇఓ మల్లికార్జున్ ప్రసాద్, పబ్లికేషన్స్, లీగల,డోనర్లు,ఎసి,ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, గోశాల,ఎఇఓ లోకేష్‌రెడ్డికి జనరల్, స్కిట్, నర్సింగ్ పర్యవేక్షణ ఎఇఓ బిఎల్ఎన్ ప్రసాద్ రాహుకేతుదోష నివారణ పూజల ప్యాకింగ్, సూపరింటెండెంట్ విజయసారదికి అదనంగా పిఆర్‌ఓ కార్యాలయం, నాగభూషణం సియస్‌ఓ, ఆలయం, లడ్డుపోటు,అన్నదానం డిసిబిల బాధ్యతను అప్పగించారు. కోదండపాణికి గోశాల, జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామి పిఆర్‌ఓ కార్యాలయం, రాహుకేతు పూజల వస్తువుల ప్యాకింగ్, షణ్ముగం స్టోర్స్, సురేష్‌రెడ్డి గోశాల క్యాష్‌బుక్, యోగబాబు అనుబంధ ఆలయాలు,శశిధర్‌రెడ్డి లడ్డు పోటు, టి.వెంకయ్య స్టేషనరిలతో పాటు పలువురు అర్చకులను వివిధ ఆలయాలకు బదిలీలు చేసినట్లు ఇఓ కెవి సాగర్‌బాబు జారి చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కావలిలో తీవ్ర సంచలనం

## వైఎస్సార్సీ నేత దాడులు తట్టుకోలేక పోలీస్ స్టేషన్ వద్ద ఆత్మహత్యాయత్నం!

**నెల్లూరు (కావలి), జూన్ 18 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో వైసిపి చోటా నేత దర్శిగుంట మహేంద్ర దాడికి తట్టుకోలేక పార్వతి అనే మహిళ కావలి పోలీస్ స్టేషన్ ముందు ఆదివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. బాధితురాలు కరకమిట్ల పార్వతి



కావలిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మీడియాతో జరిగిన సంఘటనపై బోరున విలపించింది. వైసిపి నాయకుడు మహేంద్ర దగ్గర షాపు కోసం పార్వతి వడ్డీకి డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. అప్పు తీసుకున్న డబ్బులు వడ్డీతో చెల్లించినా, కుదరదని 20 రూపాయల వడ్డీ చెల్లించాలని వత్తిడి తెచ్చాడని ఆమె తెలిపారు. అంత వడ్డీ చెల్లించలేనని చెప్పడంతో నలుగురు యువకులతో షాపుపై దాడి చేసి తనను కొట్టారన్నారు. ఈ దాడులకు తట్టుకోలేక పోలీస్ స్టేషన్ ముందు న్యాయం చేయాలంటూ పురుగు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాల్సి వచ్చిందన్నారు. తనను ఎవరు ఏమి చేయలేరని పోలీసులు కూడా నేను ఎంత చెబితే అంతేనని దిక్కున చోట చెప్పుకోమని దర్శిగుంట మహేంద్ర హెచ్చరికలు చేస్తూ తనను చితకబాదాడని బాధితురాలు రోదిస్తూ తెలిపింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతి జెఎసి ప్రభుత్వానికి వ్యతిరేకం కాదు

## జెఎసి నాయకుడు బొప్పరాజు



**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి జెఎసి ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని ఆ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు స్పష్టం చేసారు.తామేందుకు ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లేందుకు శాంతియుతంగా ఆందోళన చేసామన్నారు, సమస్యలను సిఎం దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.మంత్రుల కమిటీ సమావేశంలోను ఇదే విషయం స్పష్టం చేసామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిపై తమకు పూర్తి నమ్మకం ఉందని వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జిపిఎస్ విధానం పాత పెన్షన్ విధానానికి దగ్గరగా ఉందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేస్తామన్న మాట సిఎం జగన్ నిలబెట్టుకున్నారన్నారు. ప్రభుత్వం, ఉద్యోగులు వేరు కాదనే విషయాన్ని తాము విశ్వాసంతో తాము ఉన్నమన్నారు. సిఎం జగన్ అన్నట్లు తాము ప్రభుత్వంలో భాగస్వాములమన్నారు. 30 ఏళ్ల నుంచి రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ జరుగలేదన్నారు.ఇచ్చిన మాట ప్రకారం సిఎం జగన్ క్రమబద్ధీకరణ చేసారన్నారు. అందుకు ఆయన రుణపడి ఉంటామన్నారు. ఇంకా పలు డిమాండ్లు ఆయన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సిఎం హామీని అనుసరించే తాము ఆందోళనను ముగించామన్నారు.తమకు ఎంతో మేలు చేసిన సిఎం జగన్‌ను స్వయంగా కలిసి ధన్యవా దాలు తెలిపామన్నారు. మంత్రి మండలిలో తీసు కున్న ప్రతి విధానాన్ని రెండునెలల్లోపు అమలు చేస్తామని సిఎం జగన్ వాగ్దానం చేసారన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు కచ్చితంగా అండగా ఉంటారన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## 20లక్షల నగలు స్వాధీనం: డిఎస్పీ సుధాకర్‌రెడ్డి

**కుప్పం, జూన్ 18 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో పలుచోట్ల చోరీలకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి నుంచి ఇరవై లక్షల విలువ చేసే 300 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి, అర్బన్ సిఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమిళనాడు రాష్ట్రంకు చెందిన పళని, ఏలుమలై అలియాస్ రాజా, కర్ణాటకకు చెందిన మురుగన్‌లు వివిధ ప్రాంతాల్లో ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడేవారన్నారు. వీరు మల్లానూరు క్రాస్ వద్ద వాహానాలను అర్బన్ పోలీసులు తనిఖీ చేసు_ండగా నిందితులు అనుమానాస్పద రీతిలో తచ్చాడు తుండగా అర్బన్ పోలీసులు వారిని విచారించగా చోరీల వ్యవహారం వెలుగుచూసిందన్నారు. పళనిపై ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటకలో యాభైకు పైగా కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే రాజా, మురుగన్‌లపై ఆంధ్ర, కేరళ, తమిళనాడురాష్ట్రాల్లో పదికి పైగా కేసులు నమోదై ఉన్నాయన్నారు. కుప్పం టౌన్, గంగవరం, పుంగనూరు ప్రాంతాల్లో సైతం వీరు చోరీలకు పాల్పడ్డారని నిర్ధారించామన్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, వాహానాలు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ సుధాకర్‌రెడ్డి



రాజస్థాన్‌లోని జలోర్ జిల్లాలో బిపర్జాయ్ తుఫాన్ బాధితులకు సహాయం అందిస్తున్న ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

# జెఇఇలో తెలుగు సత్తా

≫ 749 సీట్లు, ఐఐటీల్లో 625 సీట్లు, జీఎఫ్‌టీఐల్లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఆర్కిటెక్చర్ కోర్సులకు సంబంధించిన అభ్యర్థులు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్టుకు 11,12 తేదిల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉంటుంది. వీరికి సెప్టెంబర్ 14న ఏఏటీ పరీక్షను నిర్వహించనున్నారు. వారి ఫలితాలను సెప్టెంబర్ 17న విడుదల చేయనున్నారు.

**టాప్-10 ర్యాంకర్ల వివర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జోన్ |
|---|---|---|
| 1. | వావిలాల చిద్విలాస్‌రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 2. | రమేష్ సూర్య తేజ | ఐఐటీ హైదరాబాద్ |
| 3. | రిషి కల్రా | ఐఐటీ రూర్కే |
| 4. | రాఘవ్ గోయల్ | ఐఐటీ రూర్కే |
| 5. | అడ్డగడ వెంకట శివరామ్ | ఐఐటీ హైదరాబాద్ |
| 6. | ప్రభవ్ ఖందేల్‌వాల్ | ఐఐటీ ఢిల్లీ |
| 7. | బిక్కిన అభినవ్ చౌదరి | ఐఐటీ హైదరాబాద్ |
| 8. | మలై కెడియా | ఐఐటీ ఢిల్లీ |
| 9. | నాగిరెడ్డి బాలాజీ రెడ్డి | ఐఐటీ హైదరాబాద్ |
| 10. | యక్కంటి ఫణివెంకట మణీందర్‌రెడిన | ఐఐటీ హైదరాబాద్ |

# 'ఎమర్జెన్సీ' చీకటి యుగం

≫ విలువలు కలిగి ఉన్న ఈ దేశంలో ఎమర్జెన్సీ విధించిన జూన్25వ తేదీని మనం ఎప్పటికీ మరిచిపోలేమని అన్నారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే విషయంలో భారత్ పెంపొందించుకున్న సామర్థ్యాన్ని ప్రధానిమోడీ ప్రశంసించారు. ఇటీవలే బిపోర్‌జాయ్ తుపాను మిగిల్చిన విషాదం, విధ్వంసం గురించి గుజరాత్‌లోని కచ్‌ప్రజలు సత్వరమే కోలుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తంచేసారు. రెండు దశాబ్దాలక్రితం సంభవించిన విధ్వంసకర భూకంపంనుంచి కచ్ కోలుకోగలదా? అని అప్పట్లో సందేహాలు వ్యక్తం అయ్యాయని, కానీ స్థానికులు ఈ అనుమానాలను పటాపంచలుచేసారన్నారు. కొన్నేళ్లుగా భారత విపత్తు నిర్వహణ సామర్థ్యం మరింత మెరుగుపడిందని అన్నారు. తన అమెరికా పర్యటనలోభాగంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలోనిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవ కార్యక్రమంలోపాల్గొంటున్నట్లు చెప్పారు.

# నగరాలకు దీటుగా పల్లెలు

≫ విషయంలో నిశిత పరిశీలన చేయాల్సి వుంటుందన్నారు. అందుకు అనుగుణంగా సృజనాత్మకంశాలను గుర్తించాల్సి వుంటుందన్నారు. ఈ క్రమంలో మనకు డేటాను క్రోడీకరించుకోవడం వలన ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.ఇదే సందర్భంలో డేటాను సేకరించడంతో పని పూర్తయిందనుకోకూడదన్నారు.సేకరించిన డేటా ద్వారా మనం తీసుకోవాల్సిన చర్యలు అనేకం ఉన్నాయన్నారు. వాటిపై మనం దృష్టిపెట్టాలన్నారు.గ్రామ సచివాలయం అంటే లభించని సేవంటూ ఉండదనే రీతిలో తీర్చిదిద్దామన్నారు. 521వరకు సేవలు అందుబాటులో ఉంచామన్నారు.ఇప్పుడు వాటిని విస్తరించామన్నారు. కనీసంగా 300ల వరకు సేవలు 72గంటల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే ఈ సేవలను అందించే విషయంలో సచివాలయ ఉద్యోగుల్లో అంకిత భావం అవసరమన్నారు. ప్రభుత్వపరంగా ప్రజలకు అందవలసి సేవలన్నింటిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. కలెక్టరు, ఆపై స్థాయి అధికారులను నిరంతరం సచివాలయాలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు. రైతుభరోసా కేంద్రాల్లో తప్పని సరిగా ఒక గ్రామ సచివాలయ వాలంటీరును వినియోగించుకుంటామని తెలిపారు. అందుకు అనుగుణంగా వాలంటీరు ప్రత్యేక శిక్షణను ఇస్తామన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ వ్యవస్థలను పటిష్టంగా, నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అమలు చేస్తామన్నారు.పల్లెకు పట్టణానికి తేడా లేకుండా సాంకేతిక మార్పులు గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ వ్యవస్థకు మంచి గుర్తింపును తీసుకున వచ్చే దిశలో వాలంటీర్లు పనిచేస్తున్నారన్నారు.ఈ క్రమంలోనే గ్రామ/ వార్డు సచివాలయాల ఉద్యోగులు సేవలను విస్తరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే గ్రామస్థాయి నుంచి వాలంటీర్లను ప్రభుత్వం సముచిత రీతిన ప్రతి ఏటా సత్కరిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం,లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు.ఈ గురుతర బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సి వుందన్నారు.ఈ బాధ్యతను ఏమాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు.అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక అడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు. పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు. లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాలవద్ద ఆ నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ది, ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు. ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. పరిపాలన వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణను ప్రణాళికబద్దంగా అమలు చేయడంలో అంకితభావంతో వాలంటీరుల నుంచి సచివాలయ సిబ్బంది. జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. గ్రామీణ వ్యవస్థలో ఆర్థికంగాను, సాంకేతికతలో మంచి మార్పు లుండాలని సిఎం జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలలో 90శాతానికి పైగా గ్రామాలకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు.

# టిజెఎస్‌ను విలీనం చేయం

## తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి పార్టీని ఏ పార్టీలో విలీనం చేయమని ప్రజాస్వామ్యం తెలంగాణ కోసం నిలబడి కనబడుతామని ఆ పార్టీ అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు.రాజకీయాలను సిఎం కెసిఆర్ పూర్తిగా కార్పొరేటీకరణ చేశారంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో జరిగిన తెలంగాణ జన సమితి మూడో ప్లీనరీలో మరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కోదండరాం అధ్యక్షతన ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ బచావో యాత్రను ఈనెల 21,22తేదీలలో ప్రొ.జయశంకర్ స్వగ్రామం అక్కంపేట నుంచి మేడారం వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ బాధితులు, పోడు భూముల సమస్యల పరిష్కారం కాలేదన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ బచావో యాత్ర చేస్తున్నామని అన్నారు. పైసలతో రాజకీయాలు చేస్తే కాంట్రాక్టర్లు బతుకుతున్నారని, ప్రజలు బతకడం లేదన్నారు. పైసలు రాజకీయాలను పతనంచేస్తున్నాయని, రాజకీయ నాయకులు బాగుపడుతున్నారన్నారు. టిఎస్ పిఎస్‌సి సభ్యులపై దర్యాప్తు చేయకుండా మళ్లీ వాళ్లతోనే నోటిఫికేషన్‌లు ఇస్తే మళ్లీ లీక్ కాకుండా ఉంటుందా అంటూప్రశ్నించారు. ధరణి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదని, సమస్యలను పరిష్కరించాలంటూ లక్షలాది దరఖాస్తులు వస్తునాయన్నారు.



మణిపూర్‌లోని విష్ణుపూర్‌లో ఆదివారం హింసాకాండను నిరసిస్తూ ప్రజలు కాగడాలతో ప్రదర్శన జరిపిన చిత్రం

# చౌదరి వెనుక ఇంకెందరు?

## విచారణలో టాలీవుడ్ డ్రగ్స్ లింకులు కదిలేనా?

## పోలీసు కస్టడీపై నేడు వెలువడనున్న తీర్పు

## 2017 తరహాలో అందరికి క్లీన్ చిట్ ఇచ్చేస్తారా?

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ (ఎస్‌కెపి చౌదరి) చౌదరి కొకైన్‌తోపట్టుబడడం తెలుగు సినీ రంగంలో మాదకద్రవ్యాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బహుభాష నటుడు రజనీకాంత్‌తో చౌదరి కబాలి అనే సినిమా, మహేష్ బాబు, వెంకటేష్‌లతో సీతమ్మవాకిట్లో సిరమల్లే పువ్వు సహా తెలుగు, తమిళంలో పలు సినిమాలు నిర్మించిన చౌదరి ఐదు రోజుల క్రితం శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడడం తెలిసిందే. ఈ కేసులో అంతర్జాతీయ వాంటెడ్ డ్రగ్స్ స్మగ్లర్ నైజీరియన్ పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ కూడా నిందితుడుగా వుండడం విదితమే. గాబ్రియల్ సహాయంతో గోవాలో పబ్‌ను ప్రారంభించి అక్కడ తెలుగుతో పాటు తమిళ సినీ రంగాలకు చెందిన ప్రముఖులకు చౌదరి వీకెండ్ పార్టీలు ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలను అందించే వాడని పోలీ సులు తేల్చారు. చౌదరి వాట్సాప్ కాల్ డేటాలో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది వుండడం, వీరిలో చాలా మంది మాదకద్రవ్యాలు వాడినట్లు వుండడంతో దీనిపై పో లీసులు ఇప్పుడు దృష్టి సారించారు. మామూలుగా అయితే చౌదరి అరెస్టు చిన్న విషయం. అయితే ఇతను పట్టుబడేందుకు ముందు పోలీసులు పెద్ద కసరత్తులు చేపడం గమనార్హం. అంతకు ముందు పట్టుబడిన రాకేష్ అనే డ్రగ్స్ స్మగ్లర్‌ను, అతని కాల్ డేటాను పరిశీలిస్తే చౌదరి బండారం రట్టయ్యింది. దీంతో చౌదరిపై నిఘా వుంచిన సైబరాబాద్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ఈ నెల 14వ తేదీన కారులో కొకైన్ సహా వుండగా పట్టుకున్నారు.దీని తరువాత చౌదరి వద్ద లభించిన నాలుగు సెల్‌ఫోన్లలోని సమాచారాన్ని వెలికితీయగా ఇందులో తెలుగు సినీ రంగానికి చెందిన అనేక మంది పేర్లు వుండడం సంచలనం రేపింది. ఈ కేసులో చౌదరిని మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీలోకి ఇవ్వాలని ఈ కేసును విచారిస్తున్న రాజేంద్రనగర్ పోలీసులు స్థానిక కోర్టులో ఈ నెల 16వ తేదీన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను చౌదరి తరపు న్యాయవాది వ్యతిరేకించారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు చౌదరిని పోలీసు కస్టడీకి ఇచ్చే విషయమై సోమవారం నాడు తీర్పును వెలువరించనుంది. చౌదరికి కస్టడీకి ఇచ్చే అవకాశాలున్నాయని పోలీసులు ధీమాగా వున్నారు. ఒకవేళ అతన్ని కోర్టు కస్టడీకి ఇస్తే మాదకద్రవ్యాల కేసులో మరింత సమాచారం వెలుగుచూసే వీలుండడంతో పాటు ఇంకొందరు అరెస్టయ్యే అవకాశం కూడావుంది. దీంతో చౌదరి డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఎంత మందికి లింకు వుందనేది తేలిపోనుంది. ఇప్పటి వరకు వున్న సమాచారం ప్రకారం చౌదరి సెల్‌ఫోన్‌లో డ్రగ్స్‌కు సంబంధించి 20 మంది వరకు వాట్సాప్ చాటింగ్ చేసినట్లుగా పోలీసులకు సమాచారం అందినట్లుగా తెలిసింది. వీరికి సిఆర్‌పిసి 51 కింద నోటీసు లు జారీ చేసి, ఆనక విచారణకు పిలిచి వారినుంచి మరింత సమాచారం సేకరించాలని పోలీసులు భావిస్తున్నారు.

**2017 తరహాలో సినీ ప్రముఖులకు క్లీన్ చిట్ ఇస్తారా?**

ఇదిలావుండగా టాలీవుడ్ నిర్మాత చౌదరి కొకైన్‌తో దొరికిపోయిన తరువాత అంతకు ముందు సెల్‌ఫోన్ ద్వారా అతను జరిపిన వాట్సాప్ చాటింగ్ ఆధారంగా ఈ కేసులో లింకులున్న వారిని పోలీసులు విచారించాలని భావిస్తున్నారు. ఈ వ్యవహారం ఒకరకంగా 2017 నాటి టాలీవుడ్ డ్రగ్స్ కేసును తలపిస్తోంది. అప్పట్లో కెల్విన్ అనే నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ పట్టుబడగా అతన్ని విచారించగా తాను అనేక మంది నటులకు డ్రగ్స్ విక్రయించానని చెప్పాడు. దీని తరువాత తెలుగు సినీ రంగానికి చెంది న 50 మంది వరకు నటులు, డైరక్టర్లు ఇతర ప్రముఖులను అబ్కారీశాఖ విచారించింది.అయితే దీని తరువాత ఈ వ్యవహారం అనేక మలుపులు తిరిగి చివరకు ఈ కేసులో అనుమానితులు, నిందితులుగా అబ్కారీశాఖ పేర్కొన్నవారిని సర్కారు బాధితులుగా ప్రకటించి వారందరికి ఊరటనిచ్చింది.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

≫ది. రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించని పంట ఉత్పత్తులను స్వీకరించడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని, భక్తులకు ఆరోగ్యకరమైన అన్నప్రసాదాలు పంపిణీచేయనున్నారు. ఇప్పటికే కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవం అయిన వేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెల పొయ్యిమీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారుచేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అందిస్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ, దోస, జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా (పంచామృతం),శుద్దన్నం, పాయసం, నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది. ఇదేగాక ఆలయంలో స్వామివారికి ప్రకృతిసిద్ధంగా దేశీయ గోవుల నుంచి సేకరించిన పాలు, వెన్న,నెయ్యిని స్వామివారి అభిషేకం, సుప్రభాత సేవలో వినియోగిస్తున్నారు. ఇందుకు తిరుమల, తిరుపతిలోని టిటిడి గోశాలల్లో దేశీయ గోవులను సంరక్షిస్తున్నారు. 130వరకు దేశవాళీ గోవుల నుంచి రోజువారీగా సేకరించిన 4వేల లీటర్ల పాలు, దానినుంచి సేకరించిన వెన్న, నెయ్యిని నైవేద్యంగా వినియోగిస్తున్నారు. ఏటా టిటిడికి శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీ కోసం 7వేల టన్నుల శనగలు, 896టన్నుల రెడ్‌గ్రామ్‌దాల్, 215 టన్నుల బ్లాక్‌గ్రామ్‌దాల్, 474టన్నుల బెల్లం, 54టన్నుల ధనియాలు, 25టన్నుల పసుపు, 237 టన్నుల సోనామసూరి బియ్యం ,22టన్నుల జీలకర్ర, 83టన్నుల ఎండుమిర్చి, 284టన్నుల పెసరపప్పు, 25టన్నుల శనగకాయలు అవసరం. ఇప్పుడు ఈ ఆహారపదార్థాలన్నిటినీ ప్రకృతి వ్యవసాయంతో పండించిన రైతుల నుంచి కొనుగోలు చేస్తారు.

# జనం విలవిల

≫ బలియా జిల్లాలో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంది. మూడు రోజులుగా వడదెబ్బ కారణంగా ఇక్కడ 400 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఇప్పటి వరకు 54 మంది ప్రాణాలు కోల్పోయారు. జూన్ 15న 23 మంది మరుసటి రోజు 20 మంది, తాజాగా 11 మంది ప్రాణాలు కోల్పోయారని బల్లియా జిల్లా వైద్యాధికారులు వెల్లడించారు. అయితే వారి మరణానికి అనేక అంశాలు కారణమని, అందులో వడదెబ్బ కూడా ఒకటి అని చెప్పారు. జ్వరం,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో పాటు ఇతర కారణాలతో బాధితులు అసుపత్రిలో చేరుతున్నారని... గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్,డయేరియాలతో చనిపోతున్నారని తెలిపారు. ఇక బిహార్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు బెంబేలెత్తిస్తున్నాయి. గత మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది చనిపోగా.... రాజధాని పట్నాలోని 35 మంది ప్రాణాలు కోల్పోయారు. నలందా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో 19మంది, పిఎంఎస్‌హెచ్‌లో 16 మంది మృత్యువాత పడ్డారు. మరో తొమ్మిది మరణాలు ఇతర జిల్లాల్లో నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్నా,షేక్‌పురాలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వడగాల్పుల తీవ్రత కొనసాగుతున్న దృష్ట్యా అక్కడి విద్యాసంస్థలకు జూన్ 24 వరకు సెలవులు పొడిగించారు.

ఉత్తరప్రదేశ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, జార్కండ్, మహారాష్ట్రలోని విదర్భ, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజులు వేడిగాలుల తీవ్రత పెరుగుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. వేడిగాలుల నేపథ్యంలో బిహార్‌లో రెడ్ అలెర్ట్ ప్రకటించారు. విదర్భలో కొన్ని ప్రాంతాల్లో చాలా వేడి గాలులు వీస్తాయని, పశ్చిమబెంగాల్, జార్ఖండ్‌లో వచ్చే మూడు రోజులు వేడి మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్,యానాం,తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,తూర్పు మధ్యప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులపాటు వేడిగాలులు వీస్తాయనితెలిపింది. తెలంగాణ, తమిళనాడు,పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రానున్న 24 గంటల పాటు వేడిగాలులు వీస్తాయని పేర్కొంది. మరోవైపు బిహార్‌లో హీట్‌వేవ్ గత11 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టింది. అంతకుముందు 2012లో 19 రోజుల పాటు నిరంతరంగా వేడిగాలులు వీచాయి. ఈసారి 20 రోజులుగా వేడిగాలులు వీస్తున్నాయి. మరోవైపు తీవ్ర ఎండల నేపథ్యంలో జార్కండ్‌లో పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గోవా,చత్తీస్‌గఢ్, ఎండవేడిని దృష్టిలో ఉంచుకొని సెలవులు పొడిగించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు ఒంటిపూట సెలవులు కొనసాగిస్తున్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:18/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 889359
2nd Prize Rs.7000/- 24753
3rd Prize Rs.3500/-
16147 29525 31983 50677 74385
82519 85914 90700 94304 98998
4th Prize Rs.200/-
0892 1640 3328 3512 3885 4403 4842
7053 8379 8880
5th Prize Rs.100/-
0624 1134 2589 5450 5708 5766 6117
6609 6950 6971
6th Prize Rs.50/-
0057 1084 2337 4197 6020 7844 9060
0245 1130 2686 4577 6135 7850 9158
0289 1151 2690 4604 6162 7886 9275
0312 1167 2779 4670 6205 8005 9300
0482 1334 2925 4919 6274 8122 9554
0503 1335 3048 4947 6433 8312 9573
0525 1393 3069 5212 6460 8426 9577
0534 1447 3175 5274 6884 8437 9724
0585 1528 3384 5281 6938 8479 9801
0662 1550 3511 5343 6974 8524 9804
0772 1770 3578 5403 7115 8747
0796 1772 3623 5449 7347 8863
0861 1823 4120 5512 7426 8932
0969 1986 4160 5610 7559 8961
1065 2135 4163 5800 7646 9016

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 358871
2nd Prize Rs.7000/- 38166
3rd Prize Rs.3500/-
03826 10051 15171 28980 32779
44876 50271 69955 78265 96260
4th Prize Rs.200/-
0131 0856 1568 1656 2092 2582 2587
3298 7665 8276
5th Prize Rs.100/-
0763 2187 3231 4046 4440 4495 6234
6823 7656 8472
6th Prize Rs.50/-
0083 1202 3366 4705 6486 7832 8900
0148 1349 3407 4734 6501 7837 8911
0255 1410 3435 4883 6671 7853 9001
0276 1553 3574 4903 6723 7931 9378
0297 1768 3588 5045 6828 7951 9416
0313 1952 3935 5264 6940 7991 9559
0458 2088 3988 5450 7144 8033 9673
0533 2120 4062 5753 7160 8061 9689
0544 2518 4139 5758 7207 8084 9773
0554 2527 4205 5806 7216 8231 9917
0572 2571 4402 5981 7434 8374
0584 2799 4410 6014 7440 8557
0783 2849 4575 6313 7472 8679
0964 3154 4584 6439 7553 8839
1151 3341 4669 6455 7743 8878

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:18/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 625673
2nd Prize Rs.7000/- 51792
3rd Prize Rs.3500/-
00566 04856 06229 20023 25376
39678 70475 73096 73525 89925
4th Prize Rs.200/-
0512 1280 2241 3496 3572 3894 4085
7849 9140 9682
5th Prize Rs.100/-
0891 2545 4259 6691 7318 7774 7823
8007 8165 9906
6th Prize Rs.50/-
0108 2746 4248 5311 6220 7747 9312
0231 2982 4441 5354 6315 7771 9354
0275 3015 4502 5392 6327 7782 9357
0307 3091 4535 5496 6351 7825 9470
0766 3106 4588 5500 6466 7859 9510
0811 3367 4635 5674 6498 7863 9811
0873 3378 4652 5744 6587 7914 9817
1019 3564 4669 5774 6784 8512 9818
1215 3764 4678 5842 7008 8518 9827
1572 3810 4683 5869 7405 8569 9854
1777 3857 4737 5892 7411 8795
2195 3924 4878 6043 7593 8948
2247 4003 5097 6070 7666 8973
2458 4092 5128 6113 7670 9174
2532 4242 5228 6153 7739 9268

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 156734
2nd Prize Rs.7000/- 70589
3rd Prize Rs.3500/-
08797 15918 20228 48740 62052
71173 74055 88216 96459 98981
4th Prize Rs.200/-
0010 1735 3542 5168 6398 6766 7258
8218 9455 9928
5th Prize Rs.100/-
0886 1258 2089 2279 2326 3078 3495
4674 4903 8135
6th Prize Rs.50/-
0067 1295 3153 4646 6103 7012 9099
0137 1547 3299 4721 6124 7062 9192
0171 1600 3392 4897 6138 7096 9274
0227 1709 3440 5048 6168 7344 9369
0323 1763 3443 5063 6239 7414 9483
0332 1990 3468 5372 6259 7455 9563
0455 2050 3505 5381 6347 7612 9627
0605 2229 3507 5456 6421 8005 9668
0696 2234 3549 5603 6438 8167 9676
0767 2368 3813 5638 6458 8180 9913
0902 2431 3862 5669 6460 8555
0971 2473 4017 5825 6601 8584
1002 2638 4079 5868 6618 8660
1107 2721 4433 5939 6723 8759
1282 2952 4572 6063 6947 8775

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 224892
2nd Prize Rs.7000/- 30100
3rd Prize Rs.3500/-
10475 10783 14621 32447 42377
46033 48969 77917 90385 90487
4th Prize Rs.200/-
0833 1411 4096 5924 6462 6872 7170
8202 9139 9364
5th Prize Rs.100/-
1274 2453 2475 3457 3997 4190 6334
9002 9095 9809
6th Prize Rs.50/-
0034 1829 4686 5968 6756 7731 8698
0108 2154 4718 5978 6841 7762 8862
0163 2191 4743 6000 6849 7832 9069
0481 2221 4778 6119 6899 7883 9099
0656 2275 4814 6125 6956 8016 9100
0687 2634 4826 6162 6963 8048 9187
0731 2909 4878 6257 6982 8195 9385
0853 3064 5010 6525 7391 8254 9579
1134 3324 5328 6607 7414 8258 9860
1166 3328 5344 6639 7461 8360 9988
1189 3468 5370 6646 7475 8370
1427 3631 5485 6676 7546 8482
1660 4344 5580 6690 7561 8584
1672 4497 5819 6697 7563 8643
1813 4522 5939 6723 7673 8650

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 257385
2nd Prize Rs.7000/- 34008
3rd Prize Rs.3500/-
01509 01785 04040 14260 16311
24275 51209 69383 82234 98086
4th Prize Rs.200/-
2873 4104 5149 5512 7413 7847 7858
9211 9599 9677
5th Prize Rs.100/-
0282 2422 2745 3316 4106 4269 6185
7828 8203 8730
6th Prize Rs.50/-
0093 1130 2925 4321 5925 7581 9412
0216 1296 3133 4615 5989 7921 9431
0239 1353 3138 4630 6256 8078 9493
0321 1448 3415 4849 6370 8194 9535
0453 1564 3447 4868 6487 8302 9675
0483 1819 3601 4880 6522 8395 9729
0522 1848 3675 4971 6546 8439 9742
0574 1860 3687 4987 6570 8534 9743
0642 1933 3709 5004 6607 8550 9817
0658 2092 3729 5426 6710 8953 9883
0758 2117 3869 5563 6823 9014
0777 2177 3978 5637 6904 9029
0882 2205 3987 5843 7152 9055
1029 2660 4107 5869 7264 9269
1122 2904 4176 5904 7265 9329

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:18/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 937993
2nd Prize Rs.7000/- 23293
3rd Prize Rs.3500/-
00296 00453 08535 32591 32992
43772 49804 53327 81453 86593
4th Prize Rs.200/-
0574 1064 2516 4897 5418 6837 8113
8273 8293 8546
5th Prize Rs.100/-
5109 6718 7145 7391 7549 7665 8438
9082 9496 9979
6th Prize Rs.50/-
0004 1546 2726 4165 5453 7249 8914
0070 1630 2796 4199 5551 7384 9336
0083 1783 2840 4338 5626 7594 9387
0134 1887 3137 4343 5738 7740 9409
0255 1916 3264 4349 5742 7764 9415
0287 2017 3299 4350 5877 7838 9588
0447 2037 3311 4425 6136 8169 9697
0553 2051 3377 4567 6266 8256 9768
0720 2076 3540 4877 6304 8268 9771
0752 2118 3702 5036 6485 8352 9982
0962 2241 3971 5178 6607 8415
1208 2320 3974 5328 6752 8525
1211 2628 4060 5367 6807 8610
1409 2636 4071 5424 6851 8780
1456 2715 4155 5439 7045 8909

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 196252
2nd Prize Rs.7000/- 35227
3rd Prize Rs.3500/-
00286 02207 05841 09672 46294
47367 63344 71021 85727 88997
4th Prize Rs.200/-
0628 1360 3674 4340 5167 6936 7330
7546 8528 8754
5th Prize Rs.100/-
0085 1180 2617 3036 3727 5304 6445
7001 7396 8793
6th Prize Rs.50/-
0265 1065 2948 4722 6259 8062 9506
0307 1204 3081 4953 6408 8281 9571
0327 1387 3261 4996 6430 8295 9678
0339 1446 3271 5080 6464 8309 9723
0343 1561 3438 5407 6552 8368 9741
0440 1911 3512 5504 6758 8369 9783
0450 1983 3604 5524 6814 8471 9874
0489 1996 3813 5598 7064 8571 9892
0497 2143 4041 5608 7134 8683 9894
0604 2182 4075 5677 7237 8739 9922
0873 2277 4112 5731 7388 8870
0905 2455 4468 5911 7590 8926
0926 2460 4538 5949 7617 9089
0934 2586 4573 6079 7707 9138
0999 2620 4628 6200 7952 9357

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:18/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 836125
2nd Prize Rs.7000/- 64507
3rd Prize Rs.3500/-
05068 09076 45302 54199 56667
58583 61430 64873 89312 95474
4th Prize Rs.200/-
0984 2199 3835 4303 4788 4804 5097
8965 9015 9143
5th Prize Rs.100/-
0079 0266 0344 0350 0924 2009 2925
2944 6288 6886
6th Prize Rs.50/-
0002 1415 2521 4135 6209 7289 8821
0077 1509 2559 4440 6458 7315 9016
0098 1512 2789 4458 6602 7357 9093
0264 1513 2805 4467 6691 7370 9096
0295 1628 2864 4526 6701 7406 9176
0409 1634 2926 4549 6709 7474 9253
0450 1735 3122 4735 6726 7565 9339
0574 1784 3123 5032 6764 7790 9342
0605 1794 3259 5255 6771 7817 9464
0771 1943 3462 5263 6876 8000 9515
0822 2014 3500 5525 7006 8139
1102 2047 3829 5741 7059 8149
1110 2215 3842 5746 7062 8406
1236 2320 3864 5887 7096 8425
1392 2412 4072 6094 7170 8612

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 853248
2nd Prize Rs.7000/- 43841
3rd Prize Rs.3500/-
01096 19923 25288 25726 39182
52296 56256 71859 78811 93180
4th Prize Rs.200/-
0367 1915 3090 3228 3432 4298 5391
6082 6812 8371
5th Prize Rs.100/-
0022 0694 1486 2890 3240 4030 5363
7001 8071 9884
6th Prize Rs.50/-
0181 1407 3224 4253 5476 7397 8770
0198 2097 3307 4668 5512 7551 9410
0207 2153 3363 4721 5518 7620 9473
0391 2275 3605 4855 5683 7798 9563
0468 2301 3618 4872 5696 7804 9622
0610 2400 3708 4905 6012 8006 9680
0619 2514 3717 4910 6329 8033 9790
0636 2582 3738 5053 6380 8130 9874
0676 2640 3786 5066 6425 8435 9879
0713 2885 3794 5077 6628 8449 9964
0943 2939 3825 5213 6793 8458
1023 2977 4015 5295 6814 8486
1184 3018 4029 5330 7073 8644
1249 3022 4051 5439 7142 8698
1299 3098 4102 5442 7242 8701

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:18/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 436745
2nd Prize Rs.7000/- 71828
3rd Prize Rs.3500/-
14321 25203 36248 47422 47929
58672 69740 71344 82688 93307
4th Prize Rs.200/-
0470 1509 1527 2863 2874 4481 5133
7267 7360 8935
5th Prize Rs.100/-
0198 1462 1735 2153 4348 5125 5256
5479 6819 9303
6th Prize Rs.50/-
0033 1008 1871 3265 4801 6506 8452
0055 1211 2097 3285 4848 6509 8463
0069 1246 2417 3358 5192 6635 8872
0223 1285 2496 3390 5313 6821 8987
0332 1300 2505 3511 5384 6842 9101
0362 1364 2574 3548 5512 6912 9496
0378 1433 2835 3621 5554 6976 9600
0410 1501 2850 3852 5641 6982 9682
0501 1580 2921 4258 5684 7058 9784
0652 1607 2965 4269 5953 7383 9799
0654 1627 2982 4374 5983 7783
0721 1674 3025 4413 6143 7871
0832 1753 3066 4475 6158 8215
0909 1769 3132 4638 6179 8279
0996 1867 3192 4723 6266 8384

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 513328
2nd Prize Rs.7000/- 24989
3rd Prize Rs.3500/-
13922 24149 35846 46504 57151
57931 68495 79799 81423 92956
4th Prize Rs.200/-
1059 1591 2648 3221 3925 5199 6044
7680 8317 9660
5th Prize Rs.100/-
0897 1479 2575 4537 5017 7203 7446
8714 9170 9233
6th Prize Rs.50/-
0099 2000 3092 4241 5863 7723 9209
0130 2030 3128 4356 5893 7766 9235
0820 2036 3289 4358 5944 7962 9296
0823 2041 3292 4588 5975 8098 9367
0876 2067 3371 4597 6032 8432 9435
1095 2125 3454 4965 6103 8459 9575
1099 2153 3462 5034 6206 8493 9584
1167 2155 3515 5048 6279 8578 9753
1263 2537 3659 5089 6586 8751 9782
1265 2715 3846 5170 6752 8783 9875
1445 2899 3869 5466 6952 8879
1541 2949 3903 5517 6977 9080
1696 2994 3948 5695 7007 9104
1723 3027 4063 5737 7429 9107
1858 3050 4238 5853 7667 9111

### వారం - వర్జ్యం

**19-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి మృగశిర
పాడ్యమి ఉ.09-36; ఆరుద్ర సా.06-58
వర్జ్యం లేదు
రా.కా.ఉ.7-30 – 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** ఆర్థికంగా ఆశించిన ఫలితాలు పొందుతారు. ఉత్సాహంగా గడుపుతారు.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. రుణాలు మంజూరవుతాయి.

**కర్కాటకం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా వుండండి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి.

**కన్య:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి. ప్రశాంతత కరువవుతుంది.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పరిష్కారమవుతాయి. శ్రమ అధికం.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచనలు న్నాయి. ఉద్యోగులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎస్టీల ఆక్రందనలు వినే వారున్నారా?

## జులై 8న ఎస్టీ ఉద్యోగుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త:** అఖిల భారత ఆదివాసి ఉద్యోగుల సంఘం జాతీయ కమిటీ తరఫున ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల సమస్యలపై విజ



విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు

యవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సమావేశం నిర్వహించి సమస్యలను కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించుకుంటూ జులై 8న ఎస్టీ ఉద్యోగుల సమ్మేళన కరపత్రాన్ని ఆవిష్కరించడమైనది. ఈ క్రమంలో ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను సంఘ నాయకులు కలిసినప్పుడు సరైన హామీలు లభించడం లేదని, కొంతమంది అపాయింట్‌మెంట్ కూడా లభించడం లేదన్నారు. సంఘ ఏపి రాష్ట్ర అధ్యక్షులు కొమరగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్టీ మహిళా ఉద్యోగులపై జరుగుతున్న దాడులు అన్యాయాలపై డిపార్ట్‌మెంట్ అధికారులు న్యాయ పరంగా స్పందించాలన్నారు. ఎస్టీల పట్ల మేజోపకమైన వివక్షతో బదిలీల్లో 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి కాకుండానే కొంతమందిని బదిలీ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కృష్ణాజిల్లా అధ్యక్షులు దేవరకొండ సురేష్ మాట్లాడుతూ పదోన్నతుల్లో కూడా అన్యాయం జరుగుతొందని అడక్వసి రీవ్ అనే పదాన్ని జీవో నెంబర్ 2 నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి పలువక్తలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ ఎస్టీ ఎస్టీ ఉద్యోగ సంఘాలతో పాటు ప్రజా సంఘాలకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలని, ఖాళీగా ఉన్న ఎస్టీ, ఎస్టీ ఖాళీలను పూరించాలని పదోన్నతులు రోస్టర్ ప్రకారం పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న సర్వీస్ మాటర్స్, విజిలెన్స్ కేసులు ఎసిబి కేసులను పరిష్కరించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సచివాలయ ఉద్యోగుల సమస్యలను, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరిన నాయకుల్లో దేవరకొండ సాంబశివరావు, కొండ విజ బాల నాగరాజు, దేవరకొండ సురేష్, కొండా నాయక్, దేవరకొండ శంకర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




కొత్త రాజకీయ పార్టీ పోస్టరును ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నాయకులు

# కొత్త పార్టీ 'ప్రజా సింహ గర్జన': 23న ఆవిర్భావ సభ

**విజయవాడ, జూన్19,ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి రహిత సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రజా సింహ గర్జన పేరిట కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్రయాదవ్ వెల్లడించారు.ఆయన విజయవాడలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత పార్టీ పోస్టరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తపార్టీని జూలై23న గుంటూరు-విజయవాడ మధ్య నాగార్జున విశ్వవిద్యాలయం ముందు జరిగే పార్టీ ఆవిర్భావ సభలో జరుగుతుందన్నారు.నూతన పార్టీ లోగో, జెండాలను ఆవిష్కరిస్తామన్నారు.రాష్ట్రంలో భూములమైనింగ్, ఇసుకపేరుతో జరుగుతున్న దోపిడి అరికడతామన్నారు.రాష్ట్రానికి ప్రత్యేకహోదా తెస్తామన్నారు.సీఎం జగన్ పరిపాలనపై పలు విమర్శలు చేసారు. రాష్ట్రంలో ఏదీ రాజధానో చెప్పలేని దురదృష్టర పరిస్థితులను జగన్ తెచ్చాన్నారు. ఎస్టీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వినియోగించుకుంటూ అణచివేస్తున్నారు. రాష్ట్రంలో ఒక ఫ్యాక్షన్ నాయకుడిని అధికారంలోకి తీసుకుని రావడం దురదృష్ణకరమన్నారు.

# ఆర్యవైశ్యుల ప్రాతినిధ్యం అన్నింటా పెరగాలి

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

**తాడేపల్లిగూడెం,జూన్18,ప్రభాతవార్త:** చిరు వ్యాపారులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆర్యవైశ్యులు ముక్త కంఠంతో నినదించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఇంకూలు కళ్యాణ మండపంలో ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. దీనికి కర్నూలు మాజీ ఎమ్మెల్యే సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏలూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బిజెపి రాష్ట్ర నాయకులు అంబికా కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండీ రాజేష్, ఆర్యవైశ్య మహాసభ దని చిరు వ్యాపారిపై కేసులు పెడుతున్న దుస్థితి ఈ జిల్లాలో నెలకొందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్ అన్నారు. ఇంతవరకు 41 మంది ఆర్యవైశ్యులు అక్రమ కేసులు వల్ల ఇబ్బందులకు గురయ్యారని, ఆరుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఒక ఆర్యవైశ్య చిన్నారి విద్యాభ్యాసానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పలువురు హామీ ఇవ్వగా, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు 50 వేల



ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో విజయవాడ కనకదుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు ను సన్మానిస్తున్న దృశ్యం

మాజీ అధ్యక్షులు నాగబాబు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గమిని సుబ్బారావు, చిన్ని రామసత్యనారాయణ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో వ్యాపారస్తులు ముఖ్యంగా చిల్లర వర్తకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఎక్సైజ్ విధానాలను, వారు పెడుతున్న కేసులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కర్నూలు మాజీ ఎమ్మెల్యే సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తప్పు చేసిన వారిని నిలదీసినపుడే వ్యవస్థలో మార్పు వస్తుందన్నారు. చిల్లర వ్యాపారులను ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జనాభా దామాషా ప్రకారం ఆర్యవైశ్యులను రావలసిన గుర్తింపు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఏదైనా సమస్య వస్తే పెద్ద దిక్కు కోసం దిక్కులు చూడవలసిన దుస్థితి నెలకొందన్నారు. ఆర్యవైశ్య మహాసభను పునరుద్ధరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేజీ బెల్లం దొరికిం రూపాయలు విరాళంగా ఇచ్చారు. అంబికా కృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎవరైతే నిస్వార్థంగా పని చేయడానికి ముందుకు వస్తారో వారి తరపున ఆర్యవైశ్య మహాసభ అండగా ఉంటుందన్నారు. ఆర్యవైశ్య మహాసభ పూర్వాధ్యక్షులు నాగబాబు మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్ల కాలంలో ఆర్యవైశ్య మహాసభ ఆస్తులు పెద్ద మొత్తంలో కోల్పోయిందన్నారు. కోనా శ్రీనివాసరావు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహ ప్రతిమలను పలువురుకి పంపిణీ చేసారు. ముగ్గురు పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసారు. ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్ననాగేంద్ర, పూర్వాధ్యక్షులు ఒబిలిశెటి నటరాజ్, గ్రంధి సత్యనారాయణ ఇంకా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నుంచే పవన్‌కు ప్రాణహాని

## డిప్యూటీ సీఎం కొట్టు సంచలన వ్యాఖ్యలు

**తాడేపల్లిగూడెం,జూన్18,ప్రభాతవార్త:** చంద్రబాబు నుంచే పవన్ కళ్యాణ్‌కు ప్రాణహాని ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ సంచలన వ్యాఖ్య చేసారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాకు ప్రాణ హాని ఉంది, సుపారీ గ్యాంగులను దింపారు అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు పట్ల మంత్రి కొట్టు స్పందిస్తూ తమ్ముడు పవన్ కళ్యాణ్ నోటి నుంచి ఆ మాట ఎందుకు వచ్చిందో తెలియదు గాని అలాంటిది ఏమైనా ఉంటే చంద్రబాబు నుంచే ఉంటుందని భావిస్తున్నా మన్నారు. ఎందుకంటే చంద్రబాబుకు రాజకీయ లబ్ధి కోసం ఇటువంటివి చేయడం అలవాటే అన్నారు. పవన్‌కు ఏమైనా జరిగితే వైకాపాకే నష్టం కాబట్టి చంద్రబాబు అలాంటి కుట్రలకు పాల్పడతారని ఆరోపించారు. పవన్ చాలా జాగ్రత్తగా ఉండాలని, చంద్రబాబును ఒక కంట కనిపెట్టి ఉండాలని సూచించారు. వారాహి యాత్రలో పవన్ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే పవన్‌కు ఏమైంది అనిపిస్తుందన్నారు. పాలు ఇచ్చే పాడి ఆవును కాదని దున్నపోతు వెంట పడుతున్నావేంటన్నారు. జగన్ పాలనలో ప్రతీ ఇంటి సిరుల పంట పండుతోందన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో కనకవర్షం కురుస్తోందన్నారు. అలాంటి పాడి ఆవులాంటి జగన్ పాలనను కాదని వద్దూలగేళ్ల రాష్ట్రాన్ని దోచుకున్న దున్నపోతు లాంటి చంద్రబాబు వెంట పడి జనంలో పవన్ చులకన అయిపోతున్నాడని విమర్శించారు. దేవాలయాలను కూల్చిన చరిత్ర తెలుగుదేశానిది అయితే దేవాలయాలను నిర్మిస్తున్న చరిత్ర వైకాపాది అన్నారు. పోలవరం ప్రాజెక్టు రివర్స్ టెండర్ తో 1300 కోట్లు ఆదా చేసిన ముఖ్యమంత్రి జగన్ అయితే ఏటిఎం కార్డులా వాడుకున్నది చంద్రబాబు అన్నారు. ఈ విషయం సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ కూడా చెప్పారని గుర్తు చేసారు. మొన్నటివరకు ముఖ్యమంత్రి అయ్యే సీన్ లేదని మాట్లాడిన పవన్ నేడు తాను ముఖ్యమంత్రిని అవుతానంటూ మాట్లాడడం మతి చలించిన మాటలకు నిదర్శనమన్నారు. అసలు నిన్ను చంద్ర బాబు ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తాడా అని ప్రశ్నించారు. అసలు నువ్వు



తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ

ఒంటరిగా పోటీ చేస్తావా? పొత్తులు పెట్టుకుంటావా?? పెట్టుకుంటే మీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు? ఇలాంటి ప్రశ్నలు అన్నింటికీ సమాధానం చెప్పవలసిన బాధ్యత పవన్ కళ్యాణ్ పై ఉందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో వైకాపా నాయకులు ముప్పిడి సంపత్‌కుమార్, కొలుకులూరి ధర్మరాజు పాల్గొన్నారు.

# ఆషాఢమాస ఆడపడుచు దుర్గమ్మకు సారె



అమ్మవారికి ఆషాడం సారె సమర్పిస్తున్న ఆలయ పాలక మండలి చైర్మన్ మరియు సభ్యులు

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆదివారం (తిథి, మాస ధ్వయం) జ్యేష్ట మాస అమావాస్య, ఆషాఢ మాస పాఢ్యమి రావడంతో ఆషాడ మాస పూజలు, ఆదివారం అమావాస్య సందర్భంగా ఆర్జిత సేవలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆషాడ మాసం ప్రారంభమైన సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు కుటుంబ సభ్యులతోను, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసులు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, కేసరి నాగమణి, తొత్తడి వేదకుమారి, అనుమోలు ఉదయలక్ష్మి పాల్గొని బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి వద్ద దేవతా మూర్తుల చెంతకు ఊరేగింపుగా కనకదుర్గానగర్, పాతమెట్ల మార్గం నుండి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూలు, పండు, చలివిడి, చీర తదితరాలు సమర్పించుకొని పూజలు నిర్వహించారు. వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదములు అందచేశారు. ఆదివారం సందర్భంగా ఆలయంలో అరుణంతో కూడిన సూర్యోపాసన నిర్వహించారు. అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీ చక్ర నవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవలలో పాల్గొన్న మరియు అమ్మవారి దర్శనార్ధం వచ్చిన భక్తులకు రద్దీ దృష్ట్యా భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మరియు దేవదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ సూచనల మేరకు రాష్ట్రంలో వేడిమి తగ్గి చల్లదనం విస్తరించాలని సంకల్పిస్తూ మే 2 నుండి విరాట పర్వ పారాయణ మరియు వరుణ జపాలు, రుద్ర పారాయణలు ఆలయ వేద పండితులు, అర్చక సిబ్బందిచే నిత్య పారాయణ చేయడం జరుగుతున్నదని ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంభ తెలిపారు.

# తుమ్మల వంశీ ఆత్మహత్య కేసులో నలుగురిపై కేసు నమోదు

**అనంతపురం, జూన్ 18 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంకి చెందిన ఒక ప్రముఖ బుక్‌స్టాల్ అధినేత తుమ్మల వంశీ ఆత్మహత్య ఘటనలో నలుగురిపై అనంతపురం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తిమ్మాపురం బుల్లెట్ బాబా, సర్దార్, ఖాసీం, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విష్ణులపై 306 ఐసిపి సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ నలుగురి ఒత్తిల్ల రావడం, భూమి దక్కదేమోనని మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డానని తుమ్మల వంశీ సూసైడ్ నోట్ రాసి ఈ నెల 16న ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. మృతుడు తుమ్మల వంశీకి అనంతపురంరూరల్ మండలం కురుగుంట గ్రామ పొలంలో సర్వే నెంబర్ 102-1బిలో 5.68 సెంట్లు కలదు. ఈ భూమి విషయంలో తనకు అన్యాయం జరుగుతుందని తుమ్మల వంశీ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.

# చుక్కలూరులో దంపతులపై హత్యాయత్నం!

## అన్నా వదినలపై పెట్రోలు పోసి నిప్పంటించిన తోడల్లుడు

## పరారైన నిందితుడి కోసం పోలీసుల గాలింపు





గాయాలపాలైన కృష్ణవేణి, తీవ్రగాయాలపాలైన నల్లపురెడ్డి, స్వల్పంగా గాయపడిన పూజిత

**తాడిపత్రి, జూన్ 18,ప్రభాతవార్త:** తనను మందలించారనే కోపంతో వరుసకు అన్నావదినలైన దంపతులపై వారి తోడల్లుడు పెట్రోలు పోసి నిప్పటించిన సంఘటన తాడిపత్రి రూరల్ పరిధిలోని చుక్కలూరులో ఆదివారం చోటు చేసుకుంది.స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తాడిపత్రి మండలం చుక్కలూరులోని శ్రీనిధి ఫ్యాక్టరీలో నల్లపురెడ్డి, క్రిష్ణవేణి దంపతులు కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. క్రిష్టవేణి చెల్లెలు భర్తయిన రమేష్‌రెడ్డి కూడా వీరితో పాటు అదే ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఈ రెండు కుటుంబాల మధ్య తలెత్తిన మనస్పర్థలతో రెండు రోజుల కిందట ఇరు కుటుంబాల సభ్యులు గొడవపడ్డారు. దీంతో రమేష్‌రెడ్డిని ఫ్యాక్టరీ విడిచిపెట్టి వెళ్లమని నల్లపురెడ్డి దంపతులు హెచ్చరించారు. దీన్ని మనసులో పెట్టుకొన్న రమేష్‌రెడ్డి ఆదివారం తెల్లవారు జామున నల్లపురెడ్డి, క్రిష్ణవేణి దంపతులపై పెట్రోలు పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ దంపతులకు సమీపంలో నిద్రిస్తున్న పూజిత అనే అమ్మాయికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనను గమనించిన స్థానికులు తీవ్రంగా గాయపడిన దంపతులను తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. సమాచారమందుకున్న ఎస్సై గౌస్ మహమ్మద్ బాషా ఆసుపత్రికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నామని సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడు రమేష్‌రెడ్డి కోసం గాలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నిద్రిస్తున్న వారిపై పెట్రోలు పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తాడిపత్రిలో ఇటీవల ఇది రెండోది కావడం, మొదటి సంఘటనలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడం గమనార్హం.



వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలు, నాభిశిలలకు జలాభిషేకం చేస్తున్న జగ్గయ్యపేట మహిళలు.

# వర్షాల కోసం గ్రామ దేవతల నాభిశిలలకు జలాభిషేకం

**జగ్గయ్యపేట, జూన్ 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో వర్షాల కోసం మహిళలు గ్రామ దేవతలు, నాభిశిలలకు పవిత్ర జలాలతో అభిషేకం, జలాలతో నగరోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. సంపూర్ణ రజిత శ్రీమహాలక్ష్మి అమ్మవారికి, మైసమ్మతల్లికి, నాభిశిలకు (బొడ్రాయి)లకు ఆషాఢం ప్రారంభం సందర్భంగా ఆదివారం పలు నదుల నుండి సేకరించిన పవిత్ర జలాలతో నగరోత్సవం నిర్వహించిన అనంతరం సామూహికంగా జలాభిషేకాది అర్చనలు, పుష్పాలంకరణలు, ప్రత్యేక పూజలను భక్తిప్రపత్తులతో నిర్వర్తించారు. ఈసందర్భంగా పలువురు గృహిణులు, భక్తులు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడితే పాడిపంటలు బాగుంటాయని, తదనుగుణంగా ప్రకృతిని ఆరాధిస్తామని పేర్కొంటూ సామూహికంగా తాము కొలుస్తున్నందున అమ్మవారు అనుగ్రహించి వర్షాలు కురిపిస్తారనే ప్రగాఢ విశ్వాసంతో తాము ఈక్రతువులు చేపట్టినట్లు వివరించారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో బాలికల ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో బాలికల విభాగంలో ఎన్ నాగభవ్యశ్రీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్తోపాటు ఓపెన్ కేటగిరీలో బాలాజీ రెడ్డి నాగిరెడ్డి 9వ



ర్యాంక్, ఉజ్వల్ శంకర్ 11వ ర్యాంక్, యువరాజ్ గుప్తా 13వ ర్యాంక్, చైతన్య మహేస్ 15వ ర్యాంక్, సమీర్ అరవింద్ పాటిల్ 20వ ర్యాంక్‌లతోపాటు 22, 25, 26, 28, 33, 34, 35, 37, 43, 44, 45, 46, 47, 56, 58, 61, 69, 71, 72, 78, 87, 90, 93, 99 వంటి టాప్ 100లోపు 29 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరిల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1, 1, 1, 2, 2, 3, 4, 4, 5, 6, 8, 8, 9, 10, 11 వంటి 11 లోపు 15 ర్యాంకులు, 100 లోపు 106 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 1,80,000 మంది విద్యార్థులు పోటీ పడిన ఈ పరీక్ష ఫలితాలోలన అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష విధానం ఆన్‌లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూపొందించిన ప్రణాళిక, వారాంతపు టాపిక్‌వైజ్, క్యుములేటివ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్‌లైన్, ఆన్‌లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, ఆన్‌లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాతవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు. మారు తున్న విద్యా విధానాలకు అనుగు ణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరెక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్ -2023 శ్రీచైతన్య సంచలన విజయం

## ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 1, 2, 3, 4, 7 ర్యాంక్‌లు సొంతం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** శ్రీచైతన్య విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంక్ వావిలాల చిద్విలాస్ రెడ్డి, ఆలిండియా 2వ ర్యాంక్ రమేష్ సూర్య తేజ, ఆలిండియా 3వ ర్యాంక్ కర్ల రిషి, ఆలిండియా 4వ ర్యాంక్ రాఘవ్ గోయల్, ఆలిండియా 7వ ర్యాంక్ బి అభినవ్ చౌదరి సాధించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్-10లోపు 5(తెలుగు రాష్ట్రాల్లో మరే ఇతర విద్యాసంస్థలకు రాలేదు), టాప్100లోపు 32 ర్యాంకులు, టాప్ 1000 లోపు 181 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సారి ఐఐటీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణుతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి




అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యా ర్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్-2023లో

# కెకెఆర్ గౌతమ్ పూర్వవిద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ఆదివారం విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెనన కేటగిరిలో మొదటి 100 లోపు 4 ర్యాంకులు సాధించారు. వి ధీరజ్ సాత్విక్ రెడ్డి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 38వ ర్యాంక్, డి ఫణీంద్రనాదరెడ్డి 65వ ర్యాంక్, ఎన్ ధర్మతేజ రెడ్డి 81 ర్యాంక్, ఎన్ ప్రిన్స్‌బ్రహ్మం రెడ్డి 97వ ర్యాంకులు సాధించారు. ఇంతేకాకు మొదటి 100లోపు వివిధ కేటగిరిల్లో 5, 16, 17, 25, 28, 31, 36, 37, 53, 54, 57, 59, 65, 72, 79, 81, 86, 89, 97 వంటి ర్యాంకులు 21ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారితల్లిదండ్రులకు,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందికి సంస్థయాజమాన్యం అభినందనలు తెలిపారు.

# ఇమిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా బ్రిటన్‌ప్రధాని

## ఒక్కరోజు జరిపిన దాడుల్లోనే 105 మంది అరెస్టు, అక్రమ వీసాలపై బ్రిటన్ పిఎం రిషిసునాక్ ఉక్కుపాదం



**లండన్, జూన్ 18:** బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్ యుకె హోంశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారిగా మారి ఒకరోజు దాడుల్లో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా కొనసాగిస్తున్న అక్రమ వలసలను కట్టడిచేసే కార్యాచరణలో మంత్రి భాగస్వామి అయ్యారు. మొత్తం 20 దేశాలకు సంబంధించి 105 మంది విదేశీయులను అరెస్టుచేసారు. 43 ఏళ్ల రిషిసునక్ బుల్లెట్‌ప్రూఫ్ వెస్ట్‌తో బ్రెంట్, నార్త్ లండన్ ప్రాంతాల్లో నిర్వహించిన దాడుల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా ఒకరోజుమొత్తం వారితోకలిసి పనిచేయడంతో ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల పనితీరును కూడా పరిశీలించారు. ప్రభుత్వం అక్రమ వలసలను కట్టడిచేయడం ప్రధాన లక్ష్యంగా భావిస్తోంది. వచ్చే ఏడాది సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ అక్రమవలసలను ముందు కట్టడిచేయాలని నిర్ణయించింది. అక్రమంగా వచ్చి పనిచేయడం అనేది ఇక్కడి వారికి ద్రోహంచేసినట్లవుతున్నదని, ఉపాధికోసం ఎదురుచూస్తున్న నిజాయితీ కార్మికులకు ద్రోహంచేస్తున్నట్లవుతున్నదన్నారు. అంతేకాకుండా వీరు ఎలాంటిపన్నులు కూడా చెల్లించడంలేదని అందువల్ల వీరు అక్రమ వలస ఉద్యోగులుగానే పరిగణిస్తామని బ్రిటన్ హోంశాఖ మంత్రి స్యుయెల్లా బ్రేవర్‌మాన్ అన్నారు. చట్టబద్ధమైన అనుమతులతో దేశంలో ఉంటే పర్వాలేదని, అంతేకానీ దేశంలో క్రిమినల్ గ్యాంకులకు స్థానం లేదని బ్రేవర్‌మాన్ ఈసందర్భంగా చెప్పారు. ఎన్నికైన సందర్భంగా తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని, అందువల్లనే దేశవ్యాప్తంగా అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలిపారు. అక్రమ వలసలు, అక్రమంగా వస్తున్న వలసజీవుల పడవలనుసైతం అరికడతామని ఆయన పేర్కొన్నారు. మా సరిహద్దులు, చట్టాలను ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలుంటాయన్నారు. బ్లాక్‌మార్కెట్ ఉపాధి అనేది వలసజీవులకు ఆకర్షణీయంగా మారుతోందని, అంతేకాకుండా బ్రిటన్‌లోనికి అక్రమ ప్రనమాదకర ప్రవేశాలకు ఊతం ఇస్తోందన్నారు. ఒక్కరోజులోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు 105 మందిని అరెస్టుచేసారని, మొత్తం 159 చోట్ల నిర్వహించిన దాడుల్లో అనేకమంది వీసాల్లేకుండానే పనులుచేస్తున్నట్లు తేలింది. అరెస్టుచేసినవారిలో 40 మందిని హోంశాఖ పెండింగ్‌లో ఉంచింది. వారిని యుకెనుంచి పంపించాలనే నిర్ణయించింది. మిగిలిన అనుమానితులను ఇమిగ్రేషన్ బెయిల్‌పై విడుదలచేసింది. దీనితో యుకెనుంచి అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు దోహదంచేసింది. మొత్తం 20 మంది వివిధ దేశాలవారు ఎలాంటి చట్టబద్ధమైన వీసాలు లేకుండా యుకెలో ఉంటున్నారని, వీరిని ఆదేశాలు కూడా గుర్తించడంలేదని బ్రిటన్ హోంశాఖ వెల్లడించింది. 2023 మొదటి త్రైమాసికంలోనే ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు 1303 ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులునిర్వహించాయి. గత ఏడాదికంటే 57శాతం ఈ దాడులుసోదాలు పెరిగాయి. రిషిసునక్ తన ప్రణాళికలను గత ఏడాది డిసెంబరునుంచి ప్రారంభించిన తర్వాత అక్రమ వలసలతో వస్తున్న పడవలను కూడా నిలిపివేసారు. గత ఏడాదికంటే ఈ అక్రమ వలసల అరెస్టులు కూడా రెట్టింపు అయినట్లు హోంశాఖ వెల్లడించింది. వీరంతా రెస్టారెంట్లు, కార్‌వాష్‌లు, నెయిల్ బార్లు, బార్బర్‌షాపుల్లో పనిచేస్తున్నట్లు తేలింది.

# తమిళనాట హీరో విజయ్ సొంతపార్టీ!


## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ?



**చెన్నై:** తమిళనాట సినిమా హీరోలు రాజకీయ పార్టీలు పెట్టడం ఇటీవలికాలంలోపరిపోయింది ఇప్పటికే తమిళనాడులో కమలహాసన్ పిఎంఎం పేరుతో ప్రత్యేక పార్టీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మరికొందరు కూడా రాజకీయ పార్టీలో ప్రముఖ స్థానాల్లో కొనసాగుతున్నారు. కోలివుడ్ స్టార్లలో దళపతి విజయ్‌జోసెఫ్ కూడా ఒకరు. తమిళనాడులోనే కాకుండా యూత్‌లో ఆతనికి మంచి క్రేజ్ ఉంది. 60కిపైగా చిత్రాలుచేసిన ఎన్నో సూపర్‌హిట్స్ ఖాతాలో వేసుకున్న విజయ్ లక్షలాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు. సామాజిక రాజకీయ సందేశాలు ఇచ్చే సినిమాలు చేయడంలో ఆయన ముందుంటారు. సమాజం పట్ల బాధ్యత ఉన్న నటుడిగాపేరుతెచ్చుకున్న విజయ్ రాజకీయాలపై అప్పుడప్పుడు ప్రత్యక్షంగా, పరోక్షంగా స్పందిస్తుంటారు. తాజాగా పదోతరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు తెచ్చుకున్నవారిని చెన్నైలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాలగురించి మాట్లాడారు. నేటివిద్యార్థులే రేపటి ఓటర్లు అని విద్యార్థులంతా ఇంటికి వెళ్లి డబ్బుతీసుకోకుండా ఓటువేయాలని తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. డబ్బు తీసుకుని ఓటువేసే పద్ధతి మార్చాలని పిలుపునిచ్చారు. డబ్బుతీసుకుని ఓటువేసే మనవేలితో మన కంటినే పొడుచుకుంటున్నట్లవుతుందంటూ ఆయనచేసిన వ్యాఖ్యలు తమిళనాడులో చర్చనీయాంశం అయ్యాయి. రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశ్యంతోనే విజయ్ ఈ వ్యాఖ్యలు చేసారని తెలుస్తోంది. 2016లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగేందుకు చూస్తున్నారు. ఇందుకోసం సొంతంగా పార్టీనికూడా ఏర్పాటుచేసే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం ఆయనచేతిలో పలు సినిమాలున్నాయి. వెంకట్‌ప్రభు దర్శకత్వంలోనే సినిమాయే ఆయనకు చివరిసినిమా అవుతుందని తెలుస్తోంది. ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీఇవ్వబోతున్నారని తాజా వార్తలు వస్తున్నాయి.

# మత్తులో ఉన్న యువతిని ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం

## బ్రిటన్‌లోని కార్డిఫ్‌లో భారత యువకుడిపై కేసు నమోదు



**లండన్,జూన్ 18:** పబ్‌లో మద్యం తాగి అంతగా స్పృహలోలేని మహిళపై అత్యాచారంచేసిన ప్రీత్ వికాల్ అనే భారత సంతతి విద్యార్థిని యుకె పోలీసులు అరెస్టుచేసారు. మద్యం మత్తులో స్పృహతప్పి ఉన్న బాధితురాలిని ప్రీత్ తనభుజాలపై ఎత్తుకెళుతోన్న ఒక విడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ప్రీత్ వికాల్ గత ఏడాది జూన్‌లో ఈ అకృత్యానికి పాల్పడినట్లు తేలింది. కార్డిఫ్‌లోని తన ఫ్లాట్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేసాడని పోలీసులు తెలిపారు. ప్రీత్, బాధితురాలు వేరువేరు స్నేహితులతో కలిసి పబ్‌కువెళ్లారు. అక్కడే వారు ఒకరినొకరు కలుసుకున్నారు. బాధితురాలు అతిగా మద్యం సేవించింది. మత్తులో ఉంది. ఆమె క్లబ్‌నుంచి బయటకు వచ్చినపుడు వికాల్ ఎదురయ్యాడు. ఇద్దరూమాటల్లో నిమ్నగమై తమతో వచ్చిన స్నేహితులనుంచి దూరంగా వెళ్లారని అప్పుడే ప్రీత్ వికల్ ఆమెను తనభుజాలపై మోస్తున్న విడియో ఆన్‌లైన్‌లో దర్శనం ఇచ్చింది. కార్డిఫ్ రోడ్లమీదుగా తన ఫ్లాట్‌కి తీసుకెళ్లడం అందులో కనిపించింది. ఇద్దరూ నడుచుకుని వస్తుండగా మత్తులో ఉన్న ఆమెప్రీత్ వికల్‌ను ఆధారంగా చేసుకుంది. సిసిటివిఫుటేజిలో ప్రీత్ వికాల్ బాధితురాలిని తన భుజాలపై తీసుకుని సిటీ సెంటర్‌నుంచి బయటకు వస్తున్నట్లు రికార్డయిందని సౌత్‌వేల్స్ పోలీసులు చెప్పారు. మత్తులో ఉన్న యువతిపై అత్యాచారం చేయడంతోపాటు ఫోటోలు తీసి తన స్నేహితులకు పంపించాడని పోలీసులు తెలిపారు. తదనంతరం ఈ మహిళ పోలీసు అధికారులకు మొత్తం వివరాలను అందించింది. సిసిటివి ఫుటేజిల్లో ఫోటోలను పరిశీలించి వికాల్‌ను పట్టించింది. అత్యాచారం సమయంలో పూర్తిగా అచేతనంగా ఉండిపోవడంతో ప్రతిఘటించలేకపోయినట్లు ఆమె తెలిపింది. సెక్యూరిటీ కెమేరా ఫుటేజితోపాటు ఆ మహిళతో పంచుకున్న ఇన్‌స్టాగ్రామ్ మెసేజ్ పోలీసులకు ప్రీత్ వికాల్‌ను పట్టించింది.

# అనైతిక చర్యలకు పాల్పడుతున్న విదేశీయుల అరెస్టు




**బెంగళూరు, జూన్ 18:** కర్ణాటక రాజధాని నగరంలో నగర పోలీసులు ముందు రోజురాత్రి ఆకస్మిక దాడులు సోదాలు నిర్వహించారు. అత్యంత ప్రముఖ వీధులుగా ఉన్న ఎంజిరోడ్డు, బ్రిగేడ్ రోడ్డు,చర్చిస్ట్రీట్ వంటి ప్రాంతాల్లో కొందరు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న సమాచారంపై ఈ సోదాలు నిర్వహించారు. సెంట్రల్ డివిజన్ పోలీసులకు వచ్చిన సమాచారంతో కొంతమంది డ్రగ్స్ విక్రయాలకు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిసింది. విదేశీ యులను కొందరిని అదుపులోనికి తీసుకున్నారు. అంతేకాకుండా వీరంతా రోడ్లపక్కనుంచి కస్టమర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నట్లు తేలింది. మొత్తం 25 మంది ఆఫ్రికా దేశీయులు మహిళలు, పురుషులను అదుపులోనికి తీసుకుని వారిని నార్కొటిక్స్ పరీక్షలకు పంపించారు. సెంట్రల్ డివిజన్ డిప్యూటికమిషనర్ శ్రీనివాసగౌడ అధ్వర్యంలో డిసిపి, ఇద్దరు అసిస్టెంట్ కమిషనర్లు, ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, పది మంది పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది మహిళా సిబ్బంది, మరో 20 మంది పురుష ఉద్యోగులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఆరుగురిని ఈ సందర్భంగా అదుపులోనికి తీసుకుని వారంతా ఎన్‌డిపిఎస్ చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు తేలిందన్నారు. ఒక మహిళను ఐపిసి సెక్షన్ 353 మంది బుక్‌చేసినట్లు తెలిపారు. వీరిలో ఇద్దరి వీసా కూడా కాలం చెల్లిందని, మొత్తం 26 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరందరినీ ఎన్‌డిపిఎస్ చట్టంపరిధిలో డ్రగ్స్ తీసుకున్న నేరంపైనే అదుపులోకి తెచ్చామన్నారు. ఒకరు భారతయులు కాగా మిగిలిన వారంతా కూడా ఆఫ్రికా జాతీయులే ఉన్నట్లు శ్రీనివాసగౌడ చెప్పారు. కబ్బన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో వీరిపై కేసులు నమోదు చేసారు.

# పదివేల రుణం ఘర్షణలో ఇద్దరు మహిళల హత్య

**న్యూఢిల్లీ, జూన్ 18:** పదివేల రూపాయల రుణాల వసూలుకు సంబంధించి ఇద్దరు సోదరీలను కాల్చి హత్యచేసిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు వివరాలప్రకారం 15నుంచి 20 మంది సాయుధ దుండగులు ఆర్‌కెపురంలోని అంబేద్కర్‌బస్తీకి తెల్లవారుఝామున నాలుగు గంటలకు వచ్చారు. తలుపులు కొట్టి ఇటుకలు విసిరారు. ఎవ్వరూ తలుపులు తీయక పోవడంతో వారు ఆప్రాంతం వదిలివెళ్లారని భావించారు. విపరీతంగా రాల్లురువుతున్నా వారు మాత్రం ఆ ప్రాంతంలో గాలించారు. ఇంటి యజమాని లలిత్‌కోసం ఆగంతకులు కాపుకాచి ఉన్నారని, ఆతని ఇద్దరి సోదరీమణులతోకలిసి ఇంటి బయటకు వచ్చి ఆగంతకులకోసం ఆరాతీసినట్లు చెప్పారు. వీరంతా వెనువెంటనే అక్కడకు చేరి కాల్పులుజరిపారని అన్నారు. 30 ఏళ్ల పింకీ, 29 ఏళ్ల జ్యోతిలపై చాతిలోను, కడుపులోను కాల్పులుజరిపారు. సమీపంలోనే ఉన్న ఎస్‌జె ఆసుపత్రికి తరలించినా తీవ్రగాయాలు కావడంతో అప్పటికే చనిపోయిటన్లు వైద్యులు తెలిపారు. మరో బుల్లెట్ లలిత్‌మీదుగా దూసుకువెళ్లింది. అయితే తృటిలో తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగా ఉంటున్న దేవ్‌తో సొమ్ముల సందర్భంగా కొంతకాలంనుంచి ఘర్షణలు జరుగుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడించాడు. వాయవ్యఢిల్లీ పోలీస్ డిసిపి మనోజ్ కథనం ప్రకారం ఉదయం 4.40 గంటలకు ఆర్‌కెపురం పోలీస్ స్టేషన్‌నుంచి కాల్ వచ్చిందని, అంబేద్కర్‌బస్తీలో ఇద్దరు మహిళలను కాల్చివేసినట్లు తెలిపారన్నారు. ముగ్గురునిందితులు అర్జున్; మైఖేల్, దేవ్‌లు ముగ్గురునీ అరెస్టుచేసినట్లు తెలిపారు. ఈసంఘటనతో ఢిల్లీలో శాంతిభద్రతలు ఏస్థాయిలో ఉన్నాయో తెలుస్తోందని సీఎం కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. ఢిల్లీప్రజల్లో పూర్తి అభద్రతా భావం పెరిగిపోయిందన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ కాకుండా ఆప్ ప్రభుత్వంచేతిలో శాంతిభద్రతల విభాగం ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. బిజెపి నేత ఎంపి మనోజ్‌తివారి మాట్లాడుతూ ఈసంఘటనపై రాజకీయాలు తగదని ప్రజలకిచ్చిన హామీలు పూర్తిచేయలేనివారు మాట్లాడితే ప్రయోజనం ఏమిటని ఆయన అన్నారు.



# రోడ్డుప్రమాదంలో టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ మృతి



**పెన్సిల్వేనియా,జూన్ 18:** ప్రముఖ టిక్‌టాక్‌స్టార్ కార్ల్ ఈస్‌వర్త్ కారుప్రమాదంలో చనిపోయినట్లు ఆమె తల్లి ప్రకటించింది. అమెరికాలోని పెన్సిల్వేనియా ప్రాంతంలోనే 35 ఏళ్ల టిక్‌టాక్ఆర్ ఈస్‌వర్త్ తన స్నేహితునితో కలిసివెళుతుండగా కారుప్రమాదం సంభవించిందని ఈప్రమాదంలో తనకుమారుడు చనిపోయినట్లు ఆతని తల్లి జానెట్ వెల్లడించారు. ఆతడితోపాటు ఒక స్నేహితుడు కూడా కారులో ఉన్నారని, మరో వాహనం వచ్చి ఢీకొనడంతో ఈప్రమాదంలోచనిపోయాడని ఆమె వివరించింది. సిండర్‌కౌంటీలోని కౌంటీలైన్‌రోడ్డు రూట్11 క్రాసింగ్ ఇంటర్‌సెక్షన్‌వద్ద ఈప్రమాదం చోటుచేసుకుందని ఆమె తెలిపింది. 35 ఏళ్ల కంటెంట్‌క్రియేటర్‌కు ఐదు లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు. ఆతని మరణం తర్వాత టిక్‌టాక్‌లో ఆతని పోస్టును కొనసాగించేదిలేనిదీ చెప్పలేమని ఆమె తల్లి చెప్పింది. పోలీసుల నివేదికలో కార్ల్ ప్రమాద స్థలంలోనే చనిపోయాడని, తీవ్రస్థాయి గాయాలవల్లనే చనిపోయినట్లు తెలిపారు. తమ అభిమాన టిక్‌టాక్‌స్టార్ చనిపోవడంతో ఆతనికున్న ఫాలోవర్లు అందరూ సంతాప సందేశాలతో పోస్టులు పెట్టారు. అత్యంత ఆప్తమిత్రుడిని కోల్పోయామని వారు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-88

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్, జూన్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,480 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,660 మంది కోలుకోగా 1925 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,31,895 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 81,69,654కి చేరగా,80,20,959మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలుకోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,858కి చేరింది.అందులో 68,33,790 మందికోలుకున్నారు.71,938మంది మరణించారు.

# కాల్‌సెంటర్ సాయంతో విదేశీయుల నిలువుదోపిడీ

## అమెరికా, ఉగాండా, కెనడా పౌరులనుంచి 20 మిలియన్ డాలర్ల వసూళ్లు



**న్యూఢిల్లీ, జూన్ 18:** కాల్‌సెంటర్‌లు ఏర్పాటు చేసుకుని వాటి సాయంతోనే అమెరికా, ఉగాండా దేశాలకు చెందిన అనేకమంది పౌరులను సుమారు 20 మిలియన్ డాలర్లవరకూ మోసం చేసిన రాకెట్‌ను పోలీసులు భగ్నంచేసారు. మొత్తం ఆరుగురు వ్యక్తులు ఈరాకెట్‌లో ఉన్నారు. ఢిల్లీ పోలీసులు ఉగాండా, కెనడాల పోలీసుల సాయంతో నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు భారతీయులు, ఉగాండా, కెనడాలనుంచి ఒక్కొక్కరుచొప్పున ఈ రాకెట్‌సభ్యులుగా ఉన్నారు. అమెరికా ఎఫ్‌బిఐ, ఇంటర్‌పోల్ సాయంతో ఈఆపరేషన్ కొనసాగించారు. గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందినవారు నలుగురున్నారు. వీరిని వట్సాల్ మెహతా, పార్థ అర్మాకర్, దీపక్ అరోరా, ప్రశాంత్‌కుమార్‌లుగా పోలీసులు గుర్తించారు. పోలీసుల విచారణలో మెహతా ఈ రాకెట్‌కు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరిస్తున్నట్లు తేలింది. అర్మాకర్ ఉగాండా, భారత్‌లలో కాల్‌సెంటర్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలర్లు అమెరికాలోని కొన్ని ఎంపికచేసిన నంబర్లకు ఫోన్‌చేసి యాంటిడ్రగ్స్ ఏజెన్సీ, డ్రగ్ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన అధికారులుగా ఫోజులిచ్చి వారినుంచి భారీగా సొమ్ములు గుంజినట్లు తేలింది. కొన్ని కేసుల్లో కాలర్లు కొందరికి ఫోన్‌చేసి వారి పేర్లు చైల్డ్ పోర్నోగ్రఫీ కేసుల్లో ఉన్నాయని, తనిఖీల్లో అమెరికా మెక్సికో సరిహద్దుల్లో అభ్యంతరకరమైన చిత్రాలు లభించాయని బెదిరిస్తూ వచ్చారని, దీనితో భారీ మొత్తంజరిమానాలుగా చెల్లించాలని లేని పక్షంలో తీవ్రస్థాయి పరిస్థితులు ఎదుర్కొనాల్సి ఉం టుందని చెప్పేవారని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

# ఖుష్బు,గవర్నర్‌లను దూషించిన డిఎంకె నేత బహిష్కరణ



**చెన్నై, జూన్ 18:** తమిళనాడులోని అధికార డిఎంకె పార్టీనుంచి ఒక నాయకుడిని బహిష్కరించారు. బిజెపి నాయకురాలు ఖుష్బుసుందర్, గవర్నర్ ఆర్‌ఎన్‌రవిలపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై పార్టీ తీవ్రంగా స్పందించింది. గత జనవరిలో రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్‌రవికి హెచ్చరికలుచేసిన శివాజీ కృష్ణమూర్తి మళ్లీ గవర్నర్‌పైనా, ఖుష్బూసుందర్‌పైనా వ్యాఖ్యలుచేసినట్లు విడియోలు హల్‌చల్‌చేసాయి. ఆసమయంలో పార్టీ ఆతడిని సస్పెండ్‌చేసింది. ఈసారి ఖుష్బు తనపై చేసిన వ్యాఖ్యలను సీఎం స్టాలిన్‌కు ట్యాగ్‌చేస్తూ మీకుటుంబంలో ఎవరిపైనా అయినా ఈవ్యాఖ్యలుచేస్తే మీరు సహిస్తారా అని ట్వీట్‌చేసారు. ఆతడు నన్ను అవమానించడమే కాకుండా గొప్పనాయకుడయిన మీ తండ్రి, ముఖ్యమంత్రి అయిన మిమ్మల్ని కూడా అవమానించాడని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు అన్నామలై మాట్లాడుతూ శివాజి కృష్ణమూర్తి నిరంతర నేరగాడుగా పేర్కొంటూ తక్షణమే చర్యలు తీసుకోవాలనిపేర్కొన్నారు. గత జనవరిలో కూడా ప్రభుత్వం రాసిచ్చినప్రసంగం కాదని సొంతంగా చేసిన ప్రసంగంపై శివాజీ కృష్ణమూర్తి ధ్వజమెత్తారు. గవర్నర్ తన ప్రసంగంలో అంబేద్కర్‌ప్రస్తావనను తీసుకురాలేదని మండిపడ్డారు. ఇదే వైఖరితో ఉంటే తాను ఆయనపై ఎందుకు దాడిచేయకూడదని ప్రశ్నించారు. గవర్నర్ రవి కాశ్మీర్‌కు వెళ్లితే అక్కడకు మేం ఉగ్రవాదులను పంపిస్తామని, వారే ఆయన్ను చూసుకుంటారని చేసిన వ్యాఖ్యలపై అప్పట్లో బిజెపి, డిఎంకెలమధ్య తీవ్ర వాగ్యుద్ధమే జరిగింది. దీనితో శివాజీని పార్టీనుంచి సస్పెండ్‌చేసింది. ఈసారి పార్టీ ఆయన్ను బహిష్కరిస్తున్నట్లుప్రకటించింది.

# పిఎస్‌యుల్లో రెండులక్షల ఉద్యోగాలు తొలగించిన మోడీ సర్కార్

## నిరుద్యోగంపై మోడీ ప్రభుత్వాన్ని దునుమాడిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోని నిరుద్యోగసమస్యతపై కేంద్రంపై తరచూ విరుచుకుపడుతున్న కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలనుంచి రెండు లక్షల ఉద్యోగాలను తొలగించడం ఏరకమైన ప్రగతి అవుతుందని ప్రశ్నించారు. ప్రగతిశీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోవడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కేవలం కొంతమంది క్యాపిటలిస్టు మిత్రుల ప్రయోజనం కోసం యువకుల ఉపాధి అంశాలపై కేంద్రం నీళ్లు చల్లుతున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలు (పిఎస్‌యులు) దేశానికి గర్వకారణమని వాటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. ప్రగతి శీలక దేశంలో ఉద్యోగాలు తగ్గిపోతాయా అని అన్నారు. పిఎస్‌యులలో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉంటే 2022లో 14.6 లక్షలకు పడిపోయిందని, ఉద్యోగాలు తగ్గించడమే దేశ ప్రగతి అనుకోవాలా అని అన్నారు. బిఎస్ఎన్‌ఎల్‌లో 1,81,127మంది ఉద్యోగాలు కోల్పోయారని, సెయిల్‌లో 61,928, ఎంటిఎన్‌ఎల్‌లో 29,140, ఎఫ్‌సిఐలో 28,063, ఒఎన్‌జిసిలో 21,120 మంది ఉద్యోగాలు కోల్పోయారని ఒక ట్వీట్‌లో రాహుల్‌పేర్కొన్నారు. యువతకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ బిజెపి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రాహుల్ నిలదీశారు. ఉద్యోగాల కల్పనకు బదులు రెండులక్షలకుపైగా ఉద్యోగాలను తగ్గించిందన్నారు. అన్నింటికంటేముఖ్యంగా సంస్థల్లో కాంట్రాక్టు నియామకాలు రెట్టింపు అయ్యాయని, కాంట్రాక్టు ఉద్యోగులను పెంచడం రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన రిజర్వేషన్ హక్కులను తుంగలో తొక్కడం కాదా అని ఆయన నిలదీశారు. ఈ కంపెనీలను ప్రైవేటీకరణచేసే కుట్రకాదా అని అన్నారు. పారిశ్రామికవేత్తల రుణాలు రద్దుచేయడం, పిఎస్‌యులనుంచి ప్రభుత్వ ఉద్యోగాలను తగ్గించేయడం ఎలాంటి అమృత్‌కాల్ అవుతుందని రాహుల్ విమర్శించారు. నిజంగానే ఇది అమృత్‌కాల్ అయితే ఉద్యోగాలు ఎందుకు మాయం అవుతున్నాయన్నారు. దేశంలో రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిందని, కొద్దిమంది పారిశ్రామిక మిత్రులకోసం లక్షలాదిమంది యువకుల ఆశలకు ప్రభుత్వం గండికొట్టిందని రాహుల్ ఆరోపించారు. పిఎస్‌యులకు ప్రభుత్వం అండగా నిలిచి అనువైన వాతావరణం కల్పించే ఆసంస్థలే ఆర్థికంగా బలపడి ఉద్యోగాలకల్పన జరుగుతున్నదన్నారు. పిఎస్‌యులంటే దేశం దేశప్రజల ఆస్తి అని వాటినిప్రోత్సహిస్తేనే దేశం ప్రగతిమార్గాన్ని పట్టినట్లు అవుతుందని రాహుల్ అన్నారు.

# ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ రాకేష్ మాస్టర్ మృతి



**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ) జూన్ 18, ప్రభా తవార్త:** సినిమా ఇండస్ట్రీలో నృత్య దర్శకునిగా ఎన్నో సినిమాలకు వ్యవహరించిన రాకేష్ మాస్టర్ ఆదివారం సికింద్రాబాద్ ప్రాంతం లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాదాపు 15వందల సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా పనిచేసిన ఆయన ఎంతో మంది జూనియర్స్‌కి సినిరంగంలో నృత్య దర్శకునిగా శిక్షణనిస్తూ వారు ఇండస్ట్రీలో నిలబడేలా కృషిచేశారు. 2002లో బోరబండలోని సైట్ 3 శివగంగానగర్‌లో ప్రభుత్వం నిర్మించిన గృహసముదాయంలో ఇంటిని కొనుగోలు చేసుకుని నివసిస్తూన్నాడు. ఇతని భార్య పేరు లక్ష్మీ, కొడుకు రాజేష్, కూతురు రిషికా లతో కలిసి ఉంటున్నాడు. ఇతనికి సినీ రంగంలో ఎంతటి వారినైనా విమర్శించడం వెన్నతో పెట్టిన విద్య, ఇటీవల విశాఖ పట్నంలో ఓ ప్రవేటు యార్డ్ ఫీలిం షూటింగ్ కోసం వెళ్ళి ఆదివారం నగరానికి చేరుకోగా అప్పటికే అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నం చేసినప్ప టికి ఆరోగ్యం సహకరించక ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన పార్థవ దేహం బోరబండలోని స్వగృహానికి తరలించారు. అతని అభిమానులు బందు మిత్రులు పార్థవ దేహం వద్ద నివాళులు అర్పించారు.

# రెజ్లర్ల నిరసన ప్రదర్శనను నీరుగారుస్తున్న బిజెపి నేతలు బబిత ఫొగట్, తిరథ్ రాణా

## ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షిమాలిక్



**న్యూఢిల్లీ, జూన్ 18:** బిజెపి నాయకురాలు, మాజీ కామన్‌వెల్త్ గేమ్స్ స్వర్ణపతక విజేత బబిత ఫొగట్ తమ నిరసన ప్రదర్శనను బలహీనపరచడానికి స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ రెజ్లర్లను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఒలింపిక్ మెడలిస్ట్ సాక్షి మాలిక్ ఆదివారం ఆరోపించారు. తొలుత జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించడానికి బబిత, మరొకరు బిజెపి నాయకుడు తీరథ్‌రాణా అనుమతి తీసుకున్నారని, ఆ తర్వాత రెజ్లర్ల ప్రదర్శనను నీరుగార్చేలా వ్యవహరిస్తూ ఈ చోటు రాజకీయ పార్టీలు, నాయకులు తమ నిరసన ప్రదర్శనలు చేయడానికి ఉద్దేశించినదని అంటూ పనికిరాని సలహాలు ఇవ్వడం మొదలుపెట్టారని ఆరోపిస్తూ సాక్షి మాలిక్, ఆమె భర్త సత్యవర్త్ కేడియన్ శనివారం ఆన్‌లైన్ విడియో పోస్టు చేశారు. రెజ్లర్లను తొలుత నిరసన ప్రదర్శన చేయడానికి బిజెపి నాయకుడు తీరథ్‌రాణా, బబిత ప్రేరేపించారని, అయితే ఆ తర్వాత వారే రెజ్లర్ల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా, వారిని బలహీన పరిచేలా వ్యవహించారు. పైగా రెజ్లర్లు దేశానికి ఎంతో గౌరవం తెచ్చారని, అలాగే క్రీడాకారులపై బిజెపికి అపారమైన గౌరవం ఉందన్నారు. తాను కూడా వారిని ఎంతో గౌరవిస్తానని, తాను సర్వదా క్రీడాకారులకు మద్దతుగా ఉంటానని ఒక విడియోలో అన్నారు. పదవీ విరమణ చేయనున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ రెజ్లర్లను లైంగికంగా వేధించారని, ఆయనను అరెస్టు చేయాలని అగ్రశ్రేణి రెజ్లర్లు సాక్షిమాలిక్, వినేశ్ ఫొగట్, బజ్‌రంగ్ పునియా డిమాండ్ చేశారు. రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయడానికి అక్కడి పోలీసుస్టేషన్ నుంచి బబిత, రాణా అనుమతి తీసుకున్నట్లు సత్యవర్త్, సాక్షి ఓ లేఖలో తెలిపారు. ఆదివారం సాక్షిమాలిక్ సామాజిక మాధ్యమాల్లో ఓ ట్వీట్ చేస్తూ.. తీరథ్ రాణా, బబిత ఫొగట్ మొదట రెజ్లర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం వారు తమ స్వార్థం కోసం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిసు_్తన్నారని ఆరోపించారు. అయితే సాక్షి ఆరోపణలను రాణా తోసిపుచ్చారు.

# మన్ కీ బాత్ ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రధాని మోడీ ఒక్కరే: ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూన్ 18 ప్రభాతవార్త:** 'మన్ కీ బాత్' ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పర్చుకున్న ప్రపంచంలోనే ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ పార్టీ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారంరో మన్ కీ బాత్' కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ 102వ మన్ కీబాత్' కార్యక్రమానికి డాక్టర్ కె.లక్ష్మణ్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పాల్గొని ప్రసంగించారు. 9 సంవత్సరాల తన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రజలు ఏ విధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలో వివరించే ప్రయత్నంచేశారన్నారు. మన్ కీ బాత్ ద్వారా సామాజాన్ని ప్రభావితం చేసే పలు అంశాలపై ప్రజలతో పంచుకుంటూ విద్యార్థులు, యువత, మహిళలు,రైతులకు, కార్మికులు, పెద్ద కూలీలకు ప్రతిఒక్కరికి స్ఫూర్తినికలిగించేఅంశాలనుఈకార్యక్రమంద్వారావెలుగులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

## ఇండొనేసియా ఓపెన్ విజేత

# సాత్విక్ చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్2023లో భారత పురుషుల బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టిలు రికార్డుసృష్టించారు. గడచిన రెండేళ్లుగ ఆసూపర్ ఫామ్‌లో ఉన్న ఈ జంట మరోప్రతిష్టాత్మక టైటిల్‌ను సొంతంచేసుకున్నారు. ఇండోనేసియా ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్ 1000లో డబుల్స్ విభాగంలో ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ టైటిల్ గెలవడంతో కొత్తచరిత్ర సృష్టించారు.

ఆదివారం జరిగిన ఫైనల్‌లో ఈభారత ద్వయం 21-17, 21-18తో ప్రపంచ ఛాంపియన్స్ మలేసియా జోడీ ఆరోన్ చియా, వూయ్‌ఇక్‌సోహ్‌పై వరుసెట్లలో గెలిచి టైటిల్ సొంతంచేసుకున్నారు. ఆడింది రెండు మ్యాచ్‌లే అయినా గెలుపు కోసం రెండు జట్లు కూడా తీవ్రంగాపోటీపడ్డాయి. పోటీపడి మరీ పాయింట్లు సాధించారు. కీలక సమయాల్లో స్మాష్ షాట్లు, డ్రాప్‌షాట్లతో పాటు సమర్థవంతమైన డిఫెన్స్‌ను ప్రదర్శించిన భారత జోడీ వరుసగేమ్‌లలో విజయం అందుకుంది. ఇండోనేసియా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో భారత్‌కు ఇది తొలి టైటిల్.సాత్విక్ సాయిరాజ్ చిరాగ్‌శెట్టి ద్వయం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణం నెగ్గిన నెలరోజుల తర్వాత ఇండోనేసియా ఓపెన్ టైటిల్‌ను కూడా చేజిక్కించుకోవడం విశేషం.

కాగా సాత్విక్‌చిరాగ్‌జోడీ, క్వార్టర్‌ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌జోడీ, టాప్‌సీడ్ ఫజర్ ఆల్ఫీఇయాన్ మహ్మద్‌రియాన్ ఆర్దియాంతో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సీజన్‌లో సాత్విక్‌చిరాగ్‌జోడీ స్విస్ ఓపెన్, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచి స్వర్ణపతకాలు సాధించగా మలేసియా ఓపెన్‌లో సెమీఫైనల్‌వరకూ చేరారు. గత ఏడాదిజరిగిన బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌గేమ్స్‌లో స్వర్ణం కూడా సాధించింది. థామస్‌కప్ స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యపతకాలను చిరాగ్‌శెట్టి,సాత్విక్‌సాయిరాజ్‌లు సాధించారు. అలాగే సూపర్ 300 సయ్యద్‌మోడీ, సూపర్500 థాయిలాండ్ ఇండియా ఓపెన్, సూపర్ 750 ఫ్రెంచ్ ఓపెన్ టైటిళ్లుసాధించారు. ప్రస్తుతంపురుషుల డబుల్స్ విభాగంలో ఇద్దరూ అద్భుతఫామ్‌లోఉన్నారు. ఈసారి జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణమే లక్ష్యంగా కొనసాగుతున్నారు.

## కంగారూలకు కంగారు పుట్టించిన ఇంగ్లిష్ టీమ్

### మూడోరోజు ఆటముగిసే సమయానికి ఏడు పరుగులు ఆధిక్యం

**ఎడ్జ్‌బాస్టన్(లండన్):** యాషెస్ సిరీస్‌లోభాగంగా ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టుదే ఇప్పటివరకూ పైచేయిగా ఉంది. ఆస్ట్రేలియా లోయర్ ఆర్డర్ విఫలం కావడంతో ఇంగ్లండ్‌కు ఏడుపరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు ఐదు వికెట్ల నష్టానికి 311 పరుగులతో మూడోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ 386 పరుగులకు ఆలౌట్ అయింది. షార్ట్‌బాల్ వ్యూహంతో కంగారూలకు ఇంగ్లీష్‌జట్టు కంగారుపుట్టించింది. ఆండర్సన్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. 52 పరుగులతో ఉన్న కేరీ మరో 14 పరుగులు జోడించి 66 పరుగుల వద్ద బౌల్డ్ అయ్యాడు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఎదురుదాడితో ఆస్ట్రేలియా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశాలు కనిపించాయి. అయితే ఈపరిస్థితుల్లో రాబిన్‌సన్ బౌలింగ్‌లో చెత్తషాట్ ఆడిన ఉస్మాన్‌ఖవాజా 144పరుగులుచేసి వెనుదిరిగాడు. 372 పరుగులవద్ద ఖవాజా ఔట్‌కాగానే మరో 14 పరుగులకే ఆసీస్ ఇన్నింగ్స్ముగిసింది. అయితే ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 62 బంతుల్లో 38 పరుగులుచేసిరాణించాడు. కమిన్స్ ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లుకూడా ఉనానయి. మూడు సిక్సర్లు బాదడంద్వారా 1930నాటి ఓ రికార్డును సమంచేసాడు. యాషెస్ సిరీస్‌లో ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన కెప్టెన్‌గా మాజీ ఇంగ్లండ్‌కెప్టెన్ పెర్సీ చాంప్‌మన్ రికార్డును కమిన్స్ సమంచేసాడు. 1930లో లార్డ్స్‌లోజరిగిన టెస్టులో ఛాంప్‌మన్ మూడు సిక్సర్లు కొట్టాడు. ఆ రికార్డును కమ్మిన్స్ ఇపుడు సమంచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో అతిథ్య ఇంగ్లండ్‌కు ఏడుపరుగులు ఆధిక్యం లభించడంతోప్రస్తుతానికి మ్యాచ్ గెలిచేందుకు ఇరుజట్లకు సమాన అవకాశాలున్నాయి. ఆటకు మరో రెండున్నరోజులు మిగిలే ఉండటంతో తొలి ఇన్నింగ్స్ తరహాలోనే ఇప్పుడు కూడా ఇంగ్లీష్ బ్యాటర్లు దూకుడుగా ఆడతారా అనేది ఆసక్తిగా ఉంది.



## కింగ్ కోహ్లీ రూ.1000 కోట్లకు అధిపతి

**ముంబయి:** రన్‌మెషీన్, కింగ్‌కోహ్లీ ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న క్రికెటర్. ఆటోలోనే కాదు సంపాదనలో కూడా ఆతడికి ఆతడే సాటి. ఇన్‌స్టాలోనే ఆతడికి 252 మిలియన్లకుపైగా ఫాలోవర్లుఉన్నారు. ఇక ఈ ఆటగాడి నికర ఆస్తులు వెయ్యికోట్లపైనే ఉంటాయి. స్టాక్‌గ్రో అనే కంపెనీ గణాంకాలప్రకారం ఆతడి నికర ఆస్తులవిలువ 1050 కోట్లు అని తెలిపింది. అంతర్జాతీయ క్రికెటర్ల ఆదాయం పరంగాచూసుకున్నా ఇదే ఎక్కువ. కోహ్లీకి టీమిండియా ఎప్లస్ కాంట్రాక్టు ద్వారా బిసిసిఐనుంచి రూ.ఏడు కోట్లువ స్తాయి. ప్రతి టెస్టుకు రూ.15 లక్షలు,వన్డేకు రూ.ఆరులక్షలు, టి20 మ్యాచ్‌కు రూ.3 లక్షలుచొప్పున అందుతాయి. ఇక ఐపిఎల్ ద్వారా ఆర్సీబీ జట్టుకు ఆడటంద్వారా ఆతడు ఏడాదికి రూ.15 కోట్లు ఆర్జిస్తాడు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.